ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 15-02-2026 పేజీలు : 16

## బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు
# ధన్యవాదాలు

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**




10 పేజీలో...

# మేయర్ పీఠమే లక్ష్యం

## మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు.



10 పేజీలో...

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో
# ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఈనెల 16వ తేదీన (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్
# దారుణ హత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : నగరంలోని అత్తాపూర్‌లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు గురయ్యారు. సులేమాన్ నగర్‌లోని తన సొంత ఆఫీసులో అడ్వకేట్‌పై కత్తులతో దాడి చేశారు. ఖదీర్‌ను మొదటి భార్య తమ్ముళ్లు అతి కిరాతకంగా చంపేశారు. పలుమార్లు కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడిన ఖదీర్.. సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. దాడి జరిగిన వెంటనే నిందితులు పరారయ్యారు.



అడ్వకేట్ ఖదీర్‌కు రెండు పెళ్లిళ్లు జరిగాయి. రెండో పెళ్లి చేసుకోవడంతో.. ఖదీర్ మొదటి భార్య ఇంటికి రావడం మానేశాడు. ఈ కోపంతో బావ ఖదీర్‌పై.. ఇద్దరు బామ్మర్దులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఖదీర్ ఆఫీస్‌లో ఉన్న సమయంలో అక్కడకు వచ్చిన వారు.. మొదట రాడ్‌తో దాడి చేశారు. తలపై బలంగా కొట్టడంతో మహమ్మద్ ఖదీర్ కుప్పకూలిపోయాడు. ఆపై కత్తులతో ఆరుసార్లు పొడిచారు. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు.. తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఆధారాల సేకరిస్తోంది. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. అడ్వకేట్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు.

## పుల్వామా అమరులకు
# ఘన నివాళులు

**- అమర జవాన్ల త్యాగం యువతకు స్ఫూర్తి కావాలి**



8 పేజీలో...

# ఘనంగా కొనసాగిన శ్రీ కృష్ణుని వార్షికోత్సవం పూజలు, అన్నదానం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) ఫిబ్రవరి 14 :- "అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా !
తత్రేషా తు మహాయోధ శ్రీ కృష్ణ ప్రతిష్ఠితా!!
( తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏబాల్కొండ అనే గ్రామంలో సృష్టి మహా యోధుడైనా శ్రీ కృష్ణుని ప్రతిమ ప్రతిష్టించ బడినది. నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని శ్రీ కృష్ణ దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా శనివారం రోజున అభిషేకం హోమం తో పాటు .శ్రీ రుక్మిణి కృష్ణ ల వివాహన్ని వేద మంత్రోచ్చావా లచే శ్రీ శ్రీ హరచారారి హరి పంతులు కల్యాణాన్ని ఘనంగా నిర్వ హించారు. అనంతరం హాజరైనా భక్తులందరికి అన్నదానంతో పాటు శ్రీ రుక్మిణి కృష్ణ ల వివాహన్ని ఆలయ సేవకు లైన కత్రాజీ నరేందర్,అరెపల్లి పోతారాజు, గుంద్రతు పోశన్న , సల్లగరిజే హోశన్నా,కిషన్, సమూర్త లింబన్న, మైన రాజేశ్వర్ రెబ్బతి రాజేశ్వర్,మరియు ఆలయ సేవకులందరిచే ఘనంగా నిర్వ హించారు.అలాగే ఈ రోజు జరిగిన పూజ కార్యక్రమంలో నిజామాబాదు, నిర్మల్, ప్రాంతాల భక్తులు హాజరైనారు.

" ఓం నమో శ్రీ కృష్ణ పరబ్రహ్మనే నమః. " ఆ ఆది మూర్తి అనుగ్రహంతో బాల్కొండ లోని శ్రీ కృష్ణ భక్త గ్రెసులందరికి బాల్కొండ లోని శ్రీ నిమిషంభ దేవి ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు కృతజ్ఞ తలు తెలిపారు.

కనపడటం లేదు

నేడు కలియిగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూ సంప్రదాయాలతో కనపడటం లేదు,పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు, కల్లకు కాటిక, తలలో పూలు, అంద మైన వాలు జడ, చేతులకు గాజులు, ఒళ్ళు నిండా చీర,చేతినిండా జాకెట్,కాళ్లకు మట్టేలు, ఉండేదని,నేటి స్త్రీలు నుదుటిన కని... కనిపించని చిన్న టికిల్ బొట్టు, పెదవులకు లిప్టిక్,తల విర బూసిన వెంట్రుకలు, ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రా లను ధరించి బాల్కొండ లోని ఆలయాల్లోకి వస్తే ఏ ఆలయంలోకి ప్రవేశం కల్పించ వద్దని శ్రీ నర్సింగ్ రావు శ్రీ కృష్ణ ఆలయం వారికి విజ్ఞప్తి చేసారు.

ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న .శ్రీ రాధా కృష్ణ దేవాలయం బాల్కొండ లోని మార హన్మండ్లు రైస్ మిల్ వద్ద ఉందని, హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ - నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది. అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెదల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు..శ్రీ రాధా కృష్ణ లను దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ....మరి.

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కామిరిశెట్టి విజయ

గంభీరావుపేట ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజున మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులతో కలిసి రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్లు50 శాతం సబ్సిడీపై బ్రష్ కట్టర్, ట్రాక్టర్ కల్టివేటర్ లు, స్ప్రేయర్ వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రైతులను ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధకారి సలావుద్దీన్ , ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు అజాం, ప్రభాకర్ రాజానర్సు, అక్కపల్లి బాలయ్య, తోపాటు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పుల్వామా దాడి అమరవీరుల స్మరణార్థం

## రక్తదాన శిబిరం విజయవంతం

లయన్స్ క్లబ్-యువ చైతన్య దీపం సహకారంతో రక్తదాన శిబిరం



వేములవాడ టౌన్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మల్లారం రోడ్ సమీపంలోని మాతృశ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మరియు యువ చైతన్య దీపం స్వచ్ఛంద సంస్థల సహకారంతో, ఫిబ్రవరి 14, 2019 న పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులర్పిస్తూ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ సహకారంతో మాతృశ్రీ హాస్పిటల్‌లో జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 20 మంది రక్తదానం చేశారు. మాతృశ్రీ హాస్పిటల్ వైద్యులు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ చికోటి సంతోష్ కుమార్ నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువ చైతన్య దీపం ఫౌండేషన్ చైర్‌పర్సన్ శేఖర్ సేనాధిపతి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు గోగికర్ శ్రీనివాస్, తీగల వెంకటేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ కోయినేని ప్రవీణ్, గడప రఘుపతిరావు, నవీన్ లకావత్, యువ చైతన్య దీపం స్వచ్ఛంద సంస్థ నియోజకవర్గ ఇంచార్జ్ భాస్కర్, సభ్యులు, మాతృశ్రీ హాస్పిటల్ సిబ్బంది మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన నూతన కాలనీ అధ్యక్షులు

### కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను సూరారం డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్, ఇందిరా గాంధీ నగర్ కాలనీలకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు.

కృష్ణా నగర్ కాలనీ అధ్యక్షుడు బషీర్, ఇందిరా గాంధీ నగర్ కాలనీ అధ్యక్షుడు సాజిద్, వారి కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీలలో నెలకొన్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి ప్రాథమిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

అధ్యక్షులు వినిపించిన సమస్యలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా నగర్, ఇందిరా గాంధీ నగర్ కాలనీల నివాసులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## జగద్గిరిగుట్టలో విద్యార్థుల ప్రతిభావికాసానికి వేదికగా సైన్స్ ఫెయిర్

### మగ్దూమ్ నగర్ శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

### -- చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథం అవసరమని సూచన



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట పరిధిలోని మగ్దూమ్ నగర్ శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, సాంకేతిక ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ వారిని ప్రోత్సహించారు.

తన ప్రసంగంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భవిష్యత్తు భారత నిర్మాణంలో యువతే కీలకమని, అందుకు పాఠశాల స్థాయిలోనే పటిష్టమైన విద్యాబలం అవసరమని తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ, విద్యార్థులకు ఉత్తమమైన విద్యా వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె. జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, అజమ్, బ్రహ్మానంద చారి, ముంతాజ్ అలీ, నాగరాజ్, చంద్రశేఖర్, రాములు, ఖాదర్, గిరి, షాష, పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, గడ్డమీది బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, శాస్త్రసాంకేతిక రంగాలపై మరింత ఆసక్తి కలిగించిందని నిర్వాహకులు తెలిపారు.

## శరీర దానం ఒక విజ్ఞాన గ్రంథం..

సూర్యాపేట ఫిబ్రవరి14(విజన్ ఆంధ్ర) : ఒక వ్యక్తి తన మరణానంతరం మట్టిలో వృధాగా కలిసిపోకుండా వైద్య విద్యార్థుల పరిశోధనకు ఒక విజ్ఞాన గ్రంథం గా ఉపకరిస్తుందని సూర్యాపేట స్పందన శరీర, అవయవ దాన సంస్థ సభ్యులు తెలిపారు. శనివారం సాయంత్రం చర్చి కాంపౌండ్ వీధిలో ఉప్పల ఈశ్వరమ్మ (71), ఆదెపు సత్తెమ్మ (61) ఇరువురు గృహిణులు తమ శరీర దాన అంగీకార పత్రాలను సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గుండా రమేష్, మిట్ట కోల కోటయ్య లకు అందజేశారు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు, సామాజికవేత్త గుండా రమేష్ మాట్లాడుతూ అవయవ దానం, శరీర దానం చేయడం త్యాగానికి ప్రతీకయని , సత్సంకల్పంతో తమ అంగీ కారం తెలిపిన దాతల ను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నంద్యాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# శివరాత్రి వేడుకలకు ముస్తాబైన శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం

### శివపార్వతుల ఉత్సవ ఊరేగింపు వైభవంగా నిర్వహణ



బోథ్ పట్టణ కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం మహాశివరాత్రి వేడుకల సందర్భంగా భక్తిశ్రద్ధలతో ముస్తాబైంది. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో, పూలతో ప్రత్యేక అలంకరణలతో శోభాయమానంగా మారింది.

శనివారం రోజు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను శివనామ సంకీర్తనల మధ్య బోథ్ పుర వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. భక్తులు హర హర మహాదేవ్ నినాదాలతో శోభాయాత్రను భక్తిరసమయంగా మార్చారు. అనంతరం ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం అభిషేకం నిర్వహించబడుతుంది. అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరుగనుంది. రాత్రి జాగరణ కార్యక్రమం నిర్వహించి, అర్ధరాత్రి 12 గంటల తరువాత లింగోద్భవ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. మహాశివరాత్రి వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# సప్త నదుల సంగ్రామమే సోమశిల పుణ్యక్షేత్రం

**-మహాశివరాత్రి రోజు సోమశిల పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు!!**

**-15వ తేదీ నుండి 19వ తేదీ వరకు శివరాత్రి జాతర మహోత్సవాలు**

**-ఆలయానికి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులు పలు జాగ్రత్తలను పాటించాలి**

**-సోమశిల లలిత సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బి, గోవింద్ రెడ్డి**

కొల్లాపూర్ ఫిబ్రవరి 14 : (విజన్ ఆంధ్ర) : ఆదివారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో చాలా విశేషం అని ఆలయ చైర్మన్ బి ,గోవింద్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సోమశిల లో వెలసిన శ్రీ లలితా సోమేశ్వర స్వామి ,, అమ్మవారిల ఆలయానికి ఎంతో ప్రతిష్టత ఉందని , సోమశిల లో సప్త నదులు అన్ని ఒకే చోట కలవడం ఎంతో విశిష్టతని సప్త నదుల సంగ్రామమైన పవిత్ర సోమశిల కృష్ణానదిలో భక్తులు స్నానం చేసి ఆ స్వామి వారిని అలాగే అమ్మవారిని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులను పొందాలని, అలాగే ఆదివారం శివరాత్రి పండుగ రోజు రాత్రి జాగారం చేస్తారని. అలా చేయడంతో సమస్త పాపాలు నశించి వ్యాపార సుఖములు అనుభవిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ గోవింద్ రెడ్డి అన్నారు. అదేవిధంగా అర్ధనారీశ్వరుడైన మహాదేవునికి అత్యంత ప్రతి పవిత్రమైనది ఇలాంటి మహా పర్వదినాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు మన కర్తవ్యం దంపతులతో ఆలయానికి వచ్చి స్వామివారి ఆశీస్సులను పొందాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. శివరాత్రి రోజు దంపతులచే రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన అలంకారాలు లలిత దేవికి జరుగునని ఆయన తెలిపారు.

**మహాశివరాత్రి కార్యక్రమాలు**

నేడు ఆదివారం 15వ తేదీ నుండి 19వ తేదీ గురువారం వరకు జరిగే కార్యక్రమాల వివరాలు

15వ తేదీ రోజు భక్తులకు దైవదర్శనములతో పాటు రాత్రి 9 గంటలకు జూపల్లి కృష్ణారావు చే తెలంగాణ సాంస్కృతిక శాఖ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని,

15 శివరాత్రి పండుగ రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ,16వ తేదీ రోజు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఉంటుందని, 17, 18 పూజా కార్యక్రమాలు ఉంటాయని, 19 తేదీ రోజు మహా మంగళ హారతి ఉంటుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, భక్తుల రాకపోకల కోసం కొల్లాపూర్ ఆర్టీసీ నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపోల నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ గోవింద్ రెడ్డి కమిటీ సభ్యులు తెలిపారు.

**కృష్ణనదిలో స్నానాలు చేసేటప్పుడు భక్తులు పలు జాగ్రత్తలు పాటించాలి**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా సోమశిల ఆలయానికి విచ్చేస్తున్న భక్తులు సప్త నదుల సంగ్రామమైన కృష్ణానదిలో స్నానాలు చేసేటప్పుడు జాగ్రత్తలను పాటించాలని చిన్న పిల్లలపై తల్లిదండ్రులు నిగా పెట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సూచనలు చేశారు. ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులు క్యూ లైన్ పాటించాలని మీ మీ సామాన్లకు మీరే బాధ్యత వహించాలని తెలిపారు.

### నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డికి మహా శివరాత్రి,

# శివాజీ జయంతి శోభాయాత్రకు ఆహ్వానం



నిజాంపేట్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర); నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని శనివారం 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ వాసుల ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ భేటీలో సుబ్బా రెడ్డి , బట్ట మురళి , మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోయే మహా శివరాత్రి మహోత్సవం అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మాజీ మేయర్‌ను ప్రతినిధులు ఆహ్వానించారు. ఇందిరమ్మ కాలనీ వాసుల తరఫున ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేసి, కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఆమె ఆశీర్వాదాలు, మార్గదర్శనం అందించాలని కోరారు. సామాజిక ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని ప్రతినిధులు వివరించారు. ఈ వేడుకల్లో ప్రాంతీయ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా జరుపుకోనున్నట్లు తెలిపారు. ఆహ్వానాన్ని స్వీకరించిన కోలన్ నీలా గోపాల్ రెడ్డి , తమను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, అవకాశం మేరకు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

# శివరాత్రికి ఆలయాల ముస్తాబు

**-నేడే మహా శివరాత్రి**

**-తరలిరానున్న వందలాది మంది భక్తులు**



నల్లబెల్లి,పిబ్రవరి 14(విజన్ ఆంధ్ర) : మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని మండలంలోని గుండ్లపహాడ్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంతో పాటు మండలంలోని పలు ఆలయాలు ముస్తాబయ్యాయి. మండలంలోని పలు దేవస్థానాల్లో శివరాత్రి జాగరణ వేడుకలు నిర్వహించేందుకు దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి చెందడంతో ప్రతీ ఏడాది శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు తగుచర్యలు చేపట్టారు.

# పాపయ్య కుంటను మురికినీటి బారినుంచి రక్షించాలి

**- ఎస్ఎన్‌డీపీ పనుల మార్పులతో నాలుగేళ్లుగా కలుషితం**

**- తురుక చెరువు మురికినీటి డైవర్షన్‌పై కాలనీ వాసుల ధర్నా, తక్షణ చర్యలకు డిమాండ్**

నిజాంపేట్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని సర్వే నంబర్ 105లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాపయ్య కుంటను మురికినీటి బారినుంచి రక్షించాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు. తురుక చెరువు నుండి మురికినీటిని మళ్లించడం వల్ల గత నాలుగేళ్లుగా మంచినీటి చెరువు తీవ్రంగా కలుషితమైందని ఆరోపిస్తూ స్థానికులు తురుక చెరువు వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆకుల సతీష్, అల్లాడి మహేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, 2021 వరకు ప్రజల వినియోగానికి అనువుగా ఉన్న పాపయ్య కుంట, అనంతరం చేపట్టిన ఎస్ఎన్‌డీపీ పనుల మార్పుల కారణంగా మురికినీటి నిల్వగా మారిందన్నారు. దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తురుక చెరువు నుండి బండారు లేఔట్, రెడ్డి అవెన్యూ మార్గంగా అంబీర్ చెరువులోకి వెళ్లే వర్షపు నీరు, మురికినీటి ప్రవాహ మార్గాలను మార్చడంతో గ్రీన్ ఫీల్డ్, మధుర నగర్ ప్రాంతాల మీదుగా డ్రైనేజ్ నీరు పాపయ్య కుంటలోకి చేరుతోందని వివరించారు. సర్వే నంబర్ 109 ప్రాంతంలో ప్రతిరోజూ ఓపెన్ డ్రైనేజ్ రూపంలో మురికినీరు ప్రవహించడం వల్ల దోమల



పెరుగుదల అధికమైందని, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో గత నాలుగేళ్లుగా గుర్రపు డెక్క పేరుకుపోవడంతో పరిస్థితి మరింత విషమించిందని పేర్కొన్నారు. చెరువు పరిసర ప్రాంతాలు కూడా డ్రైనేజ్ నీటితో నిండిపోవడం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందన్నారు.

ఈ నేపథ్యంలో కాలనీ ప్రజలు మాట్లాడుతూ తురుక చెరువు నుండి వచ్చే మురికినీటిని రాజధాని స్కూల్ వద్ద నుంచి బండారు లేఔట్ ఎస్ఎన్‌డీపీ నాలాకు మళ్లించాలి అన్నారు. మధుర నగర్ ప్రాంతం నుంచి వచ్చే డ్రైనేజ్ నీటిని పాపయ్య కుంటలోకి రాకుండా ఎస్ఎన్‌డీపీ లైన్‌లోకి డైవర్షన్ చేయాలని తెలిపారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలన్నారు. పాపయ్య కుంటను 2021కు ముందు ఉన్నట్లుగా మంచినీటి చెరువుగా పునరుద్ధరించాలి చెప్పారు.

పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ వరకు రూ.4 కోట్ల వ్యయంతో 367 చదరపు మీటర్ల ఎస్ఎన్‌డీపీ డ్రైనేజ్ ఏర్పాటు చేయడం కన్నా, రాజధాని స్కూల్ నుంచి బండారు లేఔట్ వరకు 324 చదరపు మీటర్ల నాలా నిర్మాణం చేపట్టడం సముచితమని సూచించారు. చెరువు కట్టపై శుభ్రత చర్యలు చేపట్టి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. పాపయ్య కుంట పరిరక్షణకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాల సంరక్షణ దృష్ట్యా సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని కాలనీ ప్రజలు స్పష్టం చేశారు.

ధర్నాలో అల్లాడి మహేష్ గుప్తా, కోటగిరి రాంబాబు గుప్తా, కృష్ణమోహన్, రంజిత్, మాధవరావు, అరుణ్ రావు, శ్రీనివాస్, సతీష్, పాండు, సుబ్బరాజు గుప్తా, సునీల్ గుప్తా, కళ్యాణ్ గుప్తా, అల్లం రాము, నాగరాజు, అమలేశ్వరి, శ్రీహరి గుప్తా, సునీల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా స్థాయి సీఎం కప్--2025-26 క్రీడలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల్ జిల్లా స్థాయి సీఎం కప్-- 2025-2026 క్రీడాపోటీలు శనివారం ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జిల్లా స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాపోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్పీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని కూడా పెంపొందిస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో జోగులాంబ గద్వాల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి డీవైఎస్‌ఓ కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహించబడ్డాయి. అనంతరం విజేతలకు ఎస్పీ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, గద్వాల్ పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్, ట్రాఫిక్ ఆర్.ఎస్సై బాలచంద్రుడు, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ డాక్టర్ తోట శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు వి. శ్రీనివాసులు, బషీర్ స్టేడియం ఇంచార్జి, భరత్,పార్వతమ్మ, అనూష, సుహాసిని, బీసన్న, సతీష్, నగేష్ బాబు, అమ్రేష్ బాబు, నరసింహారాజు, ఆనంద్, వెంకట్రాములు, దేవేంద్ర నాయుడు,

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



### తాగునీటి సమస్యలను పరిష్కరించిన తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్

మల్హర్, ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని 1 వ వార్డులో గత కొన్నేళ్లుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వార్డు ప్రజలు పలుమార్లు గత పాలకులకు, సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకుపోయిన స్పందన లేదని ప్రజలు తెలిపారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ లకు ఆ వార్డు ప్రజలు విన్నవించగా వెంటనే స్పందించిన సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ లు శనివారం మానేరు నుండి వచ్చే పైప్ లైన్ ద్వారా ఒకటవ వార్డు ప్రజలకు త్రాగు నీటి పైప్ లైన్ వేసి త్రాగు నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా త్రాగు నీటి కోసం అనేక ఇబ్బందులు పడ్డామని తమ సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి త్రాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినందుకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువత వ్యాపార రంగంలో అడుగులు వేయాలి

- ఎమ్మెల్యే కె. పి. వివేకానంద
-సుచిత్ర సర్కిల్ వద్ద నూతన కాఫీ షాప్ ప్రారంభం
- యువ పారిశ్రామికవేత్తలకు ఎమ్మెల్యే ప్రోత్సాహం




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14: (విజన్ ఆంధ్ర) యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శనివారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రామరాజు నగర్ మెయిన్ రోడ్, సుచిత్ర సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "స్మాకెంజ్ కాఫీ షాప్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే, స్వయం ఉపాధి ద్వారా యువత తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.

యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో అడుగులు వేస్తే ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, వ్యాపారాన్ని క్రమంగా విస్తరించి విజయవంతంగా కొనసాగించాలని నిర్వాహకులకు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవ్ రెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, నల్లనాగుల నాగరాజు, మధు, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో వైభవంగా కామాక్షి సామేత ఏకాంబర్ నాథ్ స్వామి ఆలయ వార్షికోత్సవం

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు

### - భక్తిశ్రద్ధల మధ్య 7వ వార్షికోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ సొసైటీ కాలనీలో ఉన్న కామాక్షి సామేత ఏకాంబర్ నాథ్ స్వామి ఆలయ 7వ వార్షికోత్సవ వేడుకలు శనివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, ఆలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా ఆధ్యాత్మికతకు, సాంస్కృతిక విలువలకు కేంద్రబిందువులని పేర్కొన్నారు. ఇలాంటి వార్షికోత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనడానికి ఆలయాల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నాయుడు, రవి, రాజా, బుజ్జి, భద్రయ్య, రాజు, దుబాయ్ శ్రీను, హరీష్, గిరి, 129 డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సంపత్ మాధవ్ రెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మేడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానికులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ఆహ్వానాల వెల్లువ

**- ప్రజా సమస్యలపై తక్షణ స్పందన**

**షాపూర్ నగర్‌లో వినతిపత్రాల స్వీకరణ...**

**సంబంధిత అధికారులతో మాట్లాడిన మాజీ శాసనసభ్యుడు**



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో ఉన్న నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నీ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వివిధ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రాలను అందజేస్తూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి, నాయకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానించారు. అనంతరం వివిధ కాలనీలకు చెందిన నివాసితులు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను వినతిపత్రాల రూపంలో ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓర్పుగా విన్న మాజీ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తానని కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

మల్హర్, ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర : మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై ఎస్ బిఐ, కెడిసిసి బ్యాంక్ అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాంకేతిక రంగాలను ఉపయోగించుకుని బ్యాంకు లావాదేవీలను కొనసాగించాలని అన్నారు. డిజిటల్ టెక్నాలజీని సురక్షితంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతపై అందరికి అవగాహన అవసరమన్నారు. నగదు రహిత లావాదేవిలు చేసే సమయంలో సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, కెవైసి మోసాల పట్ల, తెలిసి తెలియని లింక్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, తాడిచెర్ల కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దుంపల వెంకట్రాజం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు, మోడల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 17వ వార్డు లో బిఆర్ఎస్ జేండా

### కాలనీవాసులుకు దన్యవాదాలు తెలిపిన మాస్టర్ మధుకుమార్(న్యాయవాది)

అలంపూర్ ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలోని 17వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి మాల పద్మ నాగరాజు 384 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం విశేషం.17వ వార్డు ఎస్సీ రిజర్వేషన్ కావడంతో కాంగ్రెస్ లో అయిజ టౌన్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న మాస్టర్ మధుకుమార్(న్యాయవాది) తన తరఫున అభ్యర్థిని నిలబెట్టుకొని నేను గెలిపించుకుంటానని కాంగ్రెస్ పార్టీ పెద్దలతో మొరపెట్టుకున్న,వారు అవకాశం ఇవ్వకపోవడంతో మాస్టర్ మధు కుమార్ కాంగ్రెస్ పార్టీని వీడి,బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.17వ వార్డు లో బిఆర్ఎస్ అభ్యర్థి పద్మను ఎలాగైనా గెలిపించుకోవాలని వారి కార్యకర్తలతో కలిసి



ఇంటింటి ప్రచారం వేగవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీవాసులు సైతం వారికీ తోడుగా నిలిచి తన ప్రత్యార్థులపై 384 ఓట్ల మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మను గెలిపించుకున్నారు. ఈ విజయానికి తోడైనా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు లాల్ బాషా,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు,కాలనీ వాసులకు,చిన్నలకు, పెద్దలకు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు అని తెలిపారు.

## ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక



### విద్య ప్రజాస్వామీకరణే డిటియు లక్ష్యం.

### --- డిటియు జిల్లా కన్వీనర్ సంపతి రమేష్

వేములవాడ ఆర్ సి ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ధర్మ టీచర్ యూనియన్(డి టి యు) జిల్లా కమిటీ ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ గా సంపతి రమేష్, కో కన్వీనర్లుగా గొట్టేముక్కుల శేఖర్ మరియు మల్యాల రామస్వామి, జిల్లా కోశాధికారిగా కమలాకర్, వర్కింగ్ కన్వీనర్ గా గొర్రె రాజలింగం, గౌరవాధ్యక్షులుగా మారంపల్లి రాజయ్య మహిళా కో కన్వీనర్లుగా డి. సుజాత మరియు టీ. సంగీతలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం డిటియు జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ పూలే దంపతుల విద్యా ఉద్యమాన్ని ముందుకు నడిపించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉంది. అంబేద్కర్ సమానత్వ భావజాలం మరియు భారత రాజ్యాంగ విలువలతో విద్యారంగం ముందుకెళ్లినప్పుడు అందరికీ నాణ్యమైన విద్య అందుతుంది. అప్పుడే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది. అసమానతలతో కూడిన భారతీయ సమాజంలో విద్యను ప్రజాస్వామికరించాలనే లక్ష్యంతో ధర్మ టీచర్ యూనియన్ ముందుకు నడుస్తుందని పిలుపునిచ్చారు.

# యూరియా నిల్వలను పరిశీలిస్తున్న ఏవో

### యూరియా కోసం రైతులు దిగులు చెందవద్దు..

### ఏవో వెంకట్..

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: యూరియా కోసం రైతులు ఎలాంటి దిగులు చెందవద్దని మండల పరిధిలో రైతులకు సరిపడే యూరియా అందుబాటులోనే ఉందని, దిగుమతులు కూడా కొనసాగించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి జి వెంకట్ మండల రైతులకు సూచించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలో మొలంగూర్, తాడికల్, కొత్తగట్టు ,ముత్తారం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు.

యూరియా దిగుమతి నిలువలను పరిశీలించినట్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు పంపిణీ చేయుటకు ప్రత్యేక చర్యలు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలో1800 యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని, మొబైల్ లింక్ లేని రైతులకు ఆయా గ్రామాల్లోని ఏఈవోలు క్షేత్రస్థాయిలో ఉండి మొబైల్ యాప్ లో లింక్ చేసి యూరియా



బస్తాల దిగుమతి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని, రైతులు యూరియా కోసం ఎలాంటి దిగులు చెందకుండా అవసరమేరకు యూరియా వరి పంటలకు ఉపయోగించి, పంటల అధిక దిగుబడి పొందాలని సూచించారు. అవసరమేరకు మండల పరిధిలో యూరియా దిగుమతి కోసం ఉన్నతాధికారులకు నివేదికలు, అందించడం జరిగిందని, రెండు రోజుల్లో 100 టన్నుల యూరియా మండలానికి దిగుమతి చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్య తీసుకున్నట్లు ఏవో వెంకట తెలిపారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ నగేష్

### పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని అంచనా



మెదక్ పాపన్నపేట ఫిబ్రవరి 14, విజన్ ఆంధ్ర : మహాశివరాత్రి పురస్కరించుకొని ఏడుపాయల్లో జాతర ఏర్పాట్లు అడిషనల్ కలెక్టర్ నగేష్ పరిశీలించారు భక్తులు దూర ప్రాంతాల నుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లను పరిశీలించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు దాదాపుగా 10 లక్షల మంది ఏడుపాయల జాతరకు తరలివస్తారని అంచనా వేసి చెప్పారు తెలుగు రాష్ట్రాలలోనే ప్రసిద్ధిగాంచిన ఏడపాయల వన దుర్గమ్మ దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి సీఎం కప్--2025-26 క్రీడలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల్ జిల్లా స్థాయి సీఎం కప్-- 2025-2026 క్రీడాపోటీలు శనివారం ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జిల్లా స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాపోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్పీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని కూడా పెంపొందిస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో జోగులాంబ గద్వాల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి డీవైఎస్ఓ కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహించబడ్డాయి. అనంతరం విజేతలకు ఎస్పీ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.



ఈ కార్యక్రమంలో గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, గద్వాల్ పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్, ట్రాఫిక్ ఆర్.ఎస్సై బాలచంద్రుడు, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ డాక్టర్ తోట శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు వి. శ్రీనివాసులు, బషీర్ స్టేడియం ఇంచార్జి, భరత్,పార్వతమ్మ, అనూష, సుహాసిని, బీసన్న, సతీష్, నగేష్ బాబు, అమ్రేష్ బాబు, నరసింహారాజు, ఆనంద్, వెంకట్రాములు, దేవేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం కేజీబీవీలో వ్యక్తిత్వ వికాస శిక్షణ

### నిరంతర సాధన--కృషియే విజయ రహస్యం

### శ్రీ. చారుగుండ్ల రాజశేఖర్

నడిగూడెం,ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర) : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) నడిగూడెంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, జీవన నైపుణ్యాల ట్రైనర్, విజయీభవ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ చారుగుండ్ల రాజశేఖర్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ అజయ్ కుమార్,విశిష్ట అతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బొగ్గారాపు రామమూర్తి హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం గడపవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ సమయాల్లో పని ఒత్తిడికి గురవుతారని,ఆ



ఒత్తిడిని తగ్గించుకోవడానికి సరైన ప్రణాళిక, సమయపాలన అవసరమని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన సోపానాలను వివరించారు.

"భయం వీడితే విజయం మీదే" అని చెబుతూ ఆత్మవిశ్వాసం, సమయపాలన, అపజయాలను విజయానికి మెట్లుగా మార్చుకోవడం,ఓపిక, మానసిక ఏకాగ్రత వంటి అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే విజయ గాథలను పంచుకున్నారు.

సోషల్ మీడియాలోని దుష్ప్రచారాల ప్రభావం, వాటిని ఎలాఎదుర్కోవాలో, జీవన నైపుణ్యాల ప్రాముఖ్యతపై కూడా శిక్షణ అందించారు.కార్యక్రమంలో భాగంగా అభిరుచి పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎస్ఐ అజయ్ కుమార్, రిటైర్డ్ప్రధానోపాధ్యాయులు బొగ్గారాపు రామమూర్తి, ఉపాధ్యాయులు సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించిన వశిష్ట కళాశాల డైరెక్టర్ వి. సత్యనారాయణ గౌడ్




నిర్మల్:ఫిబ్రవరి 14:విజన్ ఆంధ్ర : నిర్మల్ విద్యార్థులకు ఉపయోగపడే ఆంగ్ల పాఠ్యపుస్తకం "ూ జశీఒఋఱఅఅశీశ్ శీ జుఅస్రశీఅంష్ట టశీత దీశీఅశ్రీఱఋఱఅవ" ను వి. సత్యనారాయణ గౌడ్ శనివారం కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని డాక్టర్ అఖిలేష్ కుమార్ సింగ్ రచించారు.

డిగ్రీ రెండవ సెమిస్టర్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ పుస్తకం ఇంగ్లీష్ విషయంపై సమగ్ర అవగాహన కల్పించే విధంగా సరళమైన భాషలో సిద్ధమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వి. సత్యనారాయణ గౌడ్, ఇంగ్లీష్ సబ్జెక్టుపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విశేష కృషి చేసిన రచయిత డాక్టర్ అఖిలేష్ కుమార్ సింగ్‌ను అభినందించారు.

విద్యార్థులు ఈ పుస్తకాన్ని పట్టుదలతో అధ్యయనం చేసి పూర్తి స్థాయి పరిజ్ఞానం సాధించాలని, డిగ్రీలో అత్యధిక మార్కులు సాధించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అందరూ ఈ పుస్తకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సరోత్తమ్ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పెద్దతూండ్ల లో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం- ముస్తాబైన ఆలయాలు

మల్హర్, ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర : మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని హనుమత్ దత్తాత్రేయ సహిత, శ్రీ మద్రాజరాజేశ్వరి పంచాయతన ఆలయం, శ్రీహనుమత్ వారాహి సహిత శివపంచాయతన ఆలయం గాదంపల్లిలో నేడు ఆదివారం మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లోక కల్యాణం కోసం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలు, గణపతి పూజ, స్వస్తి పుణ్యావాచనం, రక్షబంధనము, నవగ్రహ, పుర్వశాంతి హోమం, రుద్ర హోమాలు తదతర పూజా కార్యక్రమాలు కన్నుల పండుగగా జరుపనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి గ్రామ దేవతల పూజా కార్యక్రమాలు. లలితా హోమాలు, మహన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకం, అర్చనలు, సాయంత్రం 6-00గం నుండి 8--30 గం వరకు గాదంపల్లి గుడిలో డోలాయమానము. మంగళవాయిద్యాలతో పెద్దతూండ్ల గుడిలో ప్రవేశం సాయంత్రం 9-00 గంటలకు శివ పార్వతుల కళ్యాణం రాత్రి 12 గంటల నుంచి 1-00గం వరకు లింగోద్భవ పూజ జాగరణం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం వరకు భక్తులు గుడిలో రుద్రాభిషేకం, కుంకుమ పూజ హోమా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి మారవైన జ్యోతి



మల్హర్, ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర : మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మారవేన జ్యోతి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనిఅంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సిఎం కప్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో ఎడ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి మారవేన జ్యోతి జావెలిన్ త్రో లో జిల్లా మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు శనివారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచందర్, పిఈటి పక్కల రాజబాబు తెలిపారు.

# సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో యువతకు అవగాహన...

బోధన్,ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ యువతకు డ్రగ్స్ (మాదకద్రవ్యాల) పై విస్తృతంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వ్యక్తిగత జీవితానికే కాదు కుటుంబాలకు, సమాజానికి కూడా తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందన్నారు. డ్రగ్స్ పై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. సరదాగా లేదా స్నేహితుల ప్రలోభాలకు లోనై మొదలయ్యే అలవాటు క్రమంగా వ్యసనంగా మారి చదువు, కెరీర్, భవిష్యత్తు అన్నింటినీ నాశనం చేస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ కారణంగా ఆరోగ్య సమస్యలు, మానసిక అస్థిరత, ఆర్థిక ఇబ్బందులు వస్తాయని వివరించారు. మత్తు పదార్థాల ప్రభావంతో యువత తప్పు మార్గాల్లోకి వెళ్లి నేరాలకు పాల్పడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. డ్రగ్స్ సరఫరా చేయడం, వాడడం లేదా వాటికి సహకరించడం కూడా చట్టపరంగా నేరమని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించి సమయానికి సలహా ఇవ్వాలని కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద కార్యకలాపాలపై



సమాచారం ఇవ్వడానికి లేదా సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ కవితా రెడ్డి, ట్రెజరర్ కేతం సంతోష్, జాయింట్ సెక్రెటరీలు దుష్యంత్, డాక్టర్ శిరీష్, హితిన్ భీమాని, డాక్టర్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొడాలి కిషోర్, ఏసిపి శ్రీనివాస్, ఎస్హెచ్ఓ వెంకటనారాయణ, రూరల్ సిఐ విజయబాబు, రుద్రూర్ సిఐ కృష్ణ, ఎస్సైలు భాను ప్రకాష్, సందీప్, మనోజ్, మహేష్, భాస్కర్, మచ్చేందర్ రెడ్డి, కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలి: కునుకుర్తి అశోక్

## - చేవెళ్ల బార్ అసోసియేషన్ దీక్షకు సంఘీభావం

చేవెళ్ళ,ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): న్యాయవాదుల భద్రతను పరిరక్షించేందుకు న్యాయవాద రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని న్యాయవాది (టీఆర్పీ మండల అధ్యక్షుడుఊ కునుకుర్తి అశోక్ పేర్కొన్నారు. న్యాయవాదుల రక్షణ కోసం చేవెళ్ళ బార్ అసోసియేషన్ సభ్యులు చేపట్టిన నిరవధిక దీక్షకు ఆయన హాజరై తోటి న్యాయవాదులకు సంఘీభావం ప్రకటించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... న్యాయవాదులు న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు న్యాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ వారి భద్రత విషయంలో సరైన రక్షణ లేకపోవడం చింతించాల్సిన విషయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు, హత్యలు జరుగుతున్న ఘటనలు పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం అత్యవసరమైందని తెలిపారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠినమైన చట్టపరమైన చర్యలు అవసరమని, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాద రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల భద్రత కేవలం ఒక వృత్తికి సంబంధించిన అంశం మాత్రమే కాకుండా న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అవసరమైతే తాను ఆమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. దీక్షలో పాల్గొంటున్న న్యాయవాదులు మాట్లాడుతూ... న్యాయవాదుల భద్రతకు చట్టపరమైన హామీ కల్పించేవరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. న్యాయవాదులపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బురాన్ సత్యానందం, జైపాల్, తలారి ప్రకాశం, గుట్టల శేఖర్, తెలుగు శ్రీనివాస్, వడ్డే సాయిరామ్, డి.శ్రీనివాస్, సి హెచ్ రవీందర్, ఎమ్. మహేష్, బి.ఆనంద్, పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి మైక్ సెట్ వితరణ

**--వితరణ చేసిన కొత్తకమలాపురం వాసి తిరుమలాచారి**

**--నేడు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం**

**-కమిటీ నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటాచారి**



కారేపల్లి ఫిబ్రవరి14(విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామానికి చెందిన గుండోజు తిరుమలాచారి దేవాలయ కమిటీ సభ్యులకు మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. శనివారం దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటా చారి,కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రాచారి,గుండోజు వీరబ్రహ్మం సమక్షంలో ఈ మైక్ సెట్ ను అందించారు. ఈ మైక్ సెట్ ను 22 వేల రూపాయలతో కొనుగోలు చేసి ఉంటుందని శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి దేవాలయానికి అందజేయడం జరిగిందని గుండోజు తిరుమల చారి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామమూర్తి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దేవాలయంలో నేటి సాయంత్రంశివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. దేవాలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ రత్న విలాసాచారి, మియాపురం రమేష్, శ్రీరామోజు రమేష్,కొమ్ము ఉపేందర్,గుండోజు శ్రీను, మోదేపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ఆలయాల ముస్తాబు...

బోధన్,ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర) : నేడు మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని శివాలయాలను ముస్తాబు చేశారు. పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం, కార్తిక లింగేశ్వర మందిరం, ఆత్మ లింగేశ్వర ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి రాములు, ప్రధాన అర్చకులు గణేష్ మహారాజ్ లు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలలో వేకువ జాము నుండి అభిషేకాలు ప్రత్యేక దర్శనాలు ఉంటాయని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పండ్ల పంపిణీ, మంచి నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తులు సాంప్రదాయ దుస్తుల తో ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ లు ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాలలో చేపడుతున్న పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం,ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ను ఏర్పాటు చేశామన్నారు.

# పుల్వామా అమరవీరులకు సంస్కృతి స్కూల్‌లో నివాళులు

## - విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా పేరెంట్స్ ఓరియెంటేషన్

చేవెళ్ళ,ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ళ మున్సిపల్ పరిధిలోని సంస్కృతి స్కూల్‌లో పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన 40 మంది ధైర్యవంతులైన జవాన్ల స్మారకార్థం శనివారం బ్లాక్ డేను ఘనంగా నిర్వహించారు. పుల్వామాలో జరిగిన దుర్ఘటనలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. వీరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల ధైర్యం, నిబద్ధతకు పాఠశాల గౌరవ వందనం తెలిపింది. ఇటువంటి త్యాగాలు మనలో ఐక్యత, శాంతి, దేశభక్తి విలువలను పెంపొందించాలనే బాధ్యతను గుర్తుచేస్తాయని యాజమాన్యం పేర్కొంది. అనంతరం విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా "చైల్డ్ డెవలప్మెంట్" అంశంపై పేరెంట్స్ ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిపుణులైన రిసోర్స్ పర్సన్ ఒమర్ నిర్వహించి పిల్లల భావోద్వేగ, సామాజిక, విద్యా అభివృద్ధిపై విలువైన సూచనలు అందించారు. సమర్థవంతమైన పేరెంటింగ్ విధానాలు, సానుకూల సంభాషణ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ద్వారా ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. విద్యార్థుల్లో విలువల పెంపు, విద్యా ప్రావీణ్యం, సమగ్ర వ్యక్తిత్వ వికాసం కోసం సంస్కృతి స్కూల్ నిరంతరం కట్టుబడి ఉంటుందని యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాల చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# భిక్షమా రెడ్డి మృతి బాధాకరం


## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



నడిగూడెం,ఫిబ్రవరి 14 (విజాం ఆంధ్ర): మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రణబోతు భిక్షారెడ్డి మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆయన రణబోతు భిక్షారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారిని ఓదార్చారు.

అనంతరం ఇటీవల మృతి చెందిన షేక్ హుస్సేన్ చిత్రపటానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి,మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఎంకన్న, టీఆర్ఎస్ నాయకులు నూక పొంగు ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల కళావైభవం... నాగుల పహాడ్ శివాలయం



పెన్ పహాడ్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్ గ్రామంలో ఉన్న చారిత్రాత్మక వీరభద్రస్వామి, త్రికుటేశ్వరాలయాలు కాకతీయుల శిల్పకళా వైభవానికి ప్రతీకలు. మూసీనది ఒడ్డున క్రీ.శ. 13వ శతాబ్దంలో (సుమారు 1256 ప్రాంతంలో) నిర్మితమైన ఈ ఆలయాలు, రామప్ప దేవాలయాన్ని పోలిన అద్భుతమైన శిల్పకళతో, పురాణ గాథలను తెలిపే శిల్పాలతో అలరారుతున్నాయి.

**నాగులపహాడ్ టెంపుల్ విశేషాలు:**

కాకతీయ సామంతులు, రేచర్ల వంశానికి చెందిన కాటిరెడ్డి, నామిరెడ్డి ఈ ఆలయాలను నిర్మించారు

**దేవాలయాలు:**

ఇక్కడ రెండు ప్రధాన చారిత్రక ఆలయాలు ఉన్నాయి. ఒకటి వీరభద్రస్వామి ఆలయం, మరొకటి త్రికుటేశ్వరాలయం. ఈ త్రికుటేశ్వరాలయంలో నామేశ్వర, అయితేశ్వర, కాటేశ్వర అనే మూడు గర్భగుడులు ఉన్నాయి.

ఈ ఆలయం "త్రికూట" పద్ధతిలో నిర్మించబడింది. అంటే ఒకే ప్రాంగణంలో మూడు గర్భాలయాలు ఉంటాయి. వీటిని నామేశ్వర, అయితేశ్వర మరియు కాటేశ్వర ఆలయాలుగా పిలుస్తారు. హన్మకొండలోని రామప్ప దేవాలయాన్ని పోలిన శిల్పకళ ఇక్కడ కనిపిస్తుంది. నల్లరాతిపై చెక్కిన శిల్పాలు అత్యంత సుందరంగా ఉంటాయి. సూర్యాపేట నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో, పెన్‌పహాడ్ మండలం నాగులపహాడ్ గ్రామంలో, మూసీనది ఒడ్డున ఈ పుణ్యక్షేత్రం ఉంది.

# ప్రతిమ ఆసుపత్రి బస్ ప్రారంభించిన

## పెద్దతూండ్ల సర్పంచ్ బండారి నర్సింగం



మల్హర్,ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర : మండల పెద్ద తూండ్ల గ్రామానికి కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ బసు శనివారం రోజు గ్రామం లోనికి రాగా సర్పంచ్ బండారి నర్సింగం బస్ ను ప్రారంభించిన సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామం లో ఆనారోగ్య సమస్యలతో బాధపడుచున్న వారు వినియోగించు కోవాలి అని అన్నారు.ప్రతి శనివారం ప్రతిమ హాస్పిటల్ బస్ వస్తుంది అని గ్రామ ప్రజలకు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసువాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ బండారి నర్సింగం, ఉప సర్పంచ్ తాళ్ల రవీందర్, వార్డు సభ్యులు కేశవచారి, గ్రామ పెద్దలు బియ్యని కుమార్, రవీందర్, రాంబాబు, బాలయ్య, స్వామి, శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీహెచ్ఎస్ పోతుగల్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో విద్యార్థులకు

## ప్రోత్సాహంగా కరికే రాజయ్య అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) 75 సంవత్సరాల ప్లాటినం జూబ్లీ వేడుకల సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా కరికే రాజయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని ప్రకటించారు.పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ కరికే విష్ణు, కరికే రామస్వామి మరియు వారి కుటుంబ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారు.విద్య ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అనే నమ్మకంతో జీవించిన దివంగత మాజీ రేషన్ డీలర్ శ్రీ కరికే రాజయ్య గ్రామంలో విద్యాభివృద్ధికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చి అనేక మంది పేద విద్యార్థులకు సహాయం అందించారని గ్రామ పెద్దలు గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ విద్యార్థులను మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ అవార్డులను ప్రారంభిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ప్రతి సంవత్సరం "శ్రీ కరికే రాజయ్య అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు" పేరుతో 10వ తరగతి విద్యార్థుల్లో మొదటి టాపర్‌కు రూ.10,000, రెండవ టాపర్‌కు రూ.7,500, మూడవ టాపర్‌కు రూ.5,000 ఆర్థిక సహాయం అందించనున్నారు. అలాగే 6వ, 7వ, 8వ మరియు 9వ తరగతులలో ప్రతి తరగతి మొదటి స్థానం సాధించిన విద్యార్థికి ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు రూ.1,000 చొప్పున నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందడంతో పాటు విద్యపై ఆసక్తి మరింత పెరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు సూచించారు.గ్రామ ప్రజల సమక్షంలో ఈ అవార్డులను ప్రతి సంవత్సరం నిరంతరంగా కొనసాగిస్తామని కుటుంబ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కరికే మనుబ్రహ్మ, జంగ విజయ్, ఈసరి అంజి, జంగ బాలకిషన్, చెంగలి బాలరాజు, మహేష్, నరేష్, ప్రశాంత్, శివ, రాకేష్ తదితరులు మరియు క్రాంతి యూత్ యువకులు పాల్గొన్నారు.కరికే రాజయ్య కుటుంబం చేపట్టిన ఈ విద్యా ప్రోత్సాహ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# జగిత్యాల సీఎం కప్‌లో నూకపల్లి

## మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రభంజనం!





మల్యాల. ఫిబ్రవరి 14( విజన్ ఆంధ్ర ) : శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద స్టేడియంలో జగిత్యాల జిల్లా స్థాయి సీఎం కప్ ఆటల పోటీలలో అండర్-18 షాట్ పుట్ (గర్ల్స్) విభాగంలో చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం నూకపెల్లి మోడల్ స్కూల్ విద్యార్థి సుల్తాన్ వైష్ణవి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.. అలాగే అండర్-18 డిస్కస్ త్రో (గర్ల్స్) విభాగంలో కూడా సిల్వర్ మెడల్ తో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది విద్యార్థినిని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య, ఫిజికల్ డైరెక్టర్ మల్యాల రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు

# విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై వెలసిన శ్రీ దుర్గా

## మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి

విజయవాడ (ఫిబ్రవరి 15, 2026) పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇూా) మరియు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వి.కె. శీనా నాయక్ ఏర్పాట్లు చేస్తున్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లపై ముఖ్యమైన అంశాలు: దుర్గా ఘాట్ తనిఖీ: భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే దుర్గా ఘాట్ మరియు ఇతర స్నానపు ఘాట్ల వద్ద ఈఓ స్వయంగా తనిఖీలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం ఇక్కడ పారిశుధ్యం, భద్రత, మరుగుదొడ్లు మరియు తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశం: ఇంజనీరింగ్ విభాగం మరియు ఆలయ సిబ్బందితో కలిసి ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి.ఎస్. కోటేశ్వరరావు మరియు ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యాలు: రద్దీని దృష్టిలో ఉంచుకుని సాఫీగా దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎలక్ట్రికల్ విభాగం మరియు ఐటీ సెక్షన్ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం

**సాధించిన...సాయి చరణ్ గౌడ్ ను శాలువాతో సన్మానించిన....జిల్లా**

**కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్......**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, (విజన్ ఆంధ్ర.).. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల్లో..40 వార్డు కౌన్సిలర్ గా బరిలో దిగి అత్యధిక ఓట్లు సాధించి విజయ కేతనం ఎగురవేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏ. సాయి చరణ్ గౌడ్ ను...ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్ కార్యకర్తలతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్..మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక ఓట్లు సాధించి రికార్డు సృష్టించినారు.ఆయన విజయం కాంగ్రెస్ పార్టీ విజయం అని... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనం అని..గతం లో ఉన్న మున్సిపల్ చైర్మెన్ లు కూడా ఓటమి పాలు కావడం అంటే ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పాలన పై ఉన్న గొప్ప నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో..ఎన్.ఎస్.యు. ఐ .మాజీ అధ్యక్షుడు బండి నరసింహ చారి,పట్టణ,వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మెరీడియన్ స్కూల్ ప్రారంభోత్సవం

హనుమకొండ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర ): విద్యార్థులకు నాణ్యమైన,ఉన్నత విద్యను అందించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో కొత్త నిర్వచనాన్ని అందించేందుకు హనుమకొండ పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యాను అందించడం కోసం మెరీడియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆరెపల్లి లో శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో విద్యార్థులకు నాణ్యమైన,ఉన్నత విద్యను అందించాలనేటువంటి దృఢ సంకల్పంతో మెరీడియన్ పాఠశాలలను ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటర్నేషనల్ స్థాయి లో విద్యను హనుమకొండ పరిసర వాసులకు అందించాలనే అటువంటి వారి ఆలోచన విధానాన్ని ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర రాజధానిలో అనేక బ్రాంచులు కలిగిన మెరీడియన్ సంస్థ హనుమకొండ లో విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉన్నత, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, అందుకు యాజమాన్యం కృషి చేయాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో హన్మకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి,హన్మకొండలోని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు,రాజేష్,శ్రీకాంత్ రెడ్డి,జెన్నారెడ్డి,చంద్రశేఖర్,సతీష్, ప్రొఫెసర్ వద్దే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**పుల్వామా అమరులకు**

# ఘన నివాళులు

**- అమర జవాన్ల త్యాగం యువతకు స్ఫూర్తి కావాలి**

జహీరాబాద్ ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): జహీరాబాద్ పట్టణంలోని అమర జవాన్ స్తూపం వద్ద పుల్వామా అమర జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశాన్ని రక్షిస్తూ ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనాన్ని పాటించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా ప్రాంతంలో జరిగిన ఘోర ఉగ్రదాడిలో 40 మంది భారత జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు నేటితో ఏడు సంవత్సరాలు పూర్తయ్యాయి. దేశాన్ని కాపాడే క్రమంలో ఎండలు, వర్షాలు, చలిని లెక్కచేయకుండా కష్టసుఖాలను భరిస్తూ విధులు నిర్వహిస్తున్న జవాన్లపై జరిగిన ఈ దాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై కఠిన చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. అమరుల త్యాగం ఎప్పటికీ మరవలేనిదని, వారి దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జాక్ చైర్మన్ డా. పెద్దగొల్ల నారాయణ, వశిష్ఠ డిగ్రీ కళాశాల డైరెక్టర్ మారుతీరావు, సర్పంచ్ రవి పాటిల్, బుడగజంగం నాయకులు మాదినం శివప్రసాద్, జనసేన నాయకులు శంకర్ సాగర్, మహీంద్రా కార్మికులు కదిర్, సజ్జాపూరం గోపాల్, మల్లపురం బాలకృష్ణ, బోయిని గోపాల్, గంజి మహేష్, సాయి బండారి, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్**

జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ నారాయణఖేడ్ ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) నారాయణఖేడ్ పట్టణంలో అంబేద్కర్ భవనంలో కల్లు గీత కార్మిక సంఘం నారాయణఖేడ్ డివిజన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నరసింహా గౌడ్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంజా గౌడ్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులకు గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని. బడ్జెట్లో గౌడ కులస్తుల సంక్షేమం కోసం గీత కార్మికుల ఉపాధి కోసం 5000 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 17న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క నిరాహార దీక్షకు జిల్లా లోని గౌడ సోదరులు గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని. ఇచ్చినవారికి 4000 పెన్షన్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని.. దరఖాస్తు చేసుకున్న గీత కార్మికులందరికీ కొత్త పెన్షన్ మంజూరు చేయాలి. పెండింగ్ లో ఉన్న ఎనిమిది వందల మందికి సుమారు 14 కోట్ల ఎక్స్గ్రేషియాను వెంటనే



లో విడుదల చేయాలని. గత బడ్జెట్లో కేటాయించిన 70 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గీత కార్మికుల ఉపాధి కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం జరిగే ఈ నిరాహార దీక్షలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో.భూమా గౌడ్ లక్ష్మా గౌడ్ బాగా గౌడ్ అంజా గౌడ్. శ్రీనివాస్ గౌడ్. శ్రీకాంత్ గౌడ్ సాయిబాబా గౌడ్, నర్సింహా గౌడ్, గౌరవ అధ్యక్షులు రామచందర్ గౌడ్, భూమా గౌడ్ ర్యాకల అంజగౌడ్, విఠల్ దాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పాక్ ఉగ్రమూకల దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు నేలకొరిగి, అమరులైన బ్లాక్ డే రోజు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఆ వీరులను స్మరించుకుంటూ యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎ.ఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన గౌరవ,,రాజు చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా ,,రాజు చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూపాక్ ఉగ్రమూకల దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు నేలకొరిగి, అమరులైన బ్లాక్ డే రోజు ఈ రోజు అని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారికి ఘన నివాళులర్పిస్తున్నాం అని, అమర వీరుల ప్రాణాలు వెలకట్టలేనివి అని,,రాజు చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహా రక్త దానం శిబిరం నిర్వహించడం వారికి మనం ఇచ్చే ఘన నివాళులు అని , యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని, అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి స్పందన వచ్చినది అని ,అన్ని దానంల కన్నా రక్తదానం గొప్పది అని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా తప్పనిసరిగా రక్తదానం చేయాలని, నిండు ప్రాణాలను కాపాడినవారు అవుతారు అని ,,రాజు చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ఇతర ప్రాణాలు కాపాడిన దైవ సమానులు అవుతారు అని కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని,,రాజు చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.

యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ స్టేట్ కన్వీనర్ గవ్వల భరత్ కుమార్, హైదరాబాద్ కన్వీనర్ రుద్ర అభిరామ్ గౌడ్, కో కన్వీనర్ శివ గౌడ్, ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో నాయకులు, యువనేత దొడ్ల రామ కృష్ణ గౌడ్, సంజీవ రెడ్డి, ఎర్రగడ్డ శ్రీనివాస్ యాదవ్, గోపాల్, శివరాజ్ గౌడ్, గడ్డ శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, నవాజ్, లింగం, సుధాకర్, నాగరాజు, మహేష్, ఖలీమ్, సుధాకర్, రవీందర్, హనుమంతు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోసం ప్రత్యేక బస్సులు ప్రారంభం



జహీరాబాద్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు సౌకర్యం కల్పించేందుకు జహీరాబాద్ ఆర్టీసీ డిపో ప్రత్యేక బస్సులను ప్రారంభించింది. ఈ బస్సులు శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం మరియు ఏడుపాయల దుర్గామాత దేవాలయం జాతరకు నడుస్తాయి. ప్రత్యేక సర్వీసులను జహీరాబాద్ టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ టి. స్వామి మాట్లాడుతూ... ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముందున, ప్రైవేట్ వాహనాల కంటే క్షేమకరమైన ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

జనగామ ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర )జనగామ పట్టణ కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబచారి మరియు గౌరవాధ్యక్షులు దీగోజు నరసింహ చారి, ఆధ్వర్యంలో శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బత్తోజు సిద్దిరాములు, చారి, ప్రధాన కార్యదర్శిగా సరబోజు రాజు చారి, గౌరవాధ్యక్షులుగా పుత్కనూరి వీరస్వామి చారి, ఉపాధ్యక్షులుగా పడకంటి చంద్రమౌళి, చారి కోశాధికారిగా కాసోజు సంతోష్ చారి,సహాయ కార్యదర్శి గా ముమ్మాడి. గణేష్ చారి, మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోగా వారికి వారి వారి బాధ్యతలను తెలుపుతూ పట్టణ కార్పెంటర్లకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి పాటుపడాలని సూచనలు చేసి శుభాకాంక్షలు తెలిపినారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాతెల్లి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల మల్లేశం చారి జిల్లా సహాయ కార్యదర్శి మైలారం చంద్రశేఖర్ చారి మరియు



సంఘ పెద్దలు మద్దోజు సిద్దయ్య చారి, పోలోజు బ్రహ్మచారి,పోలోజు. బాస్కర్, మందోజు నరసింహ చారి,వేమునూరి రాజేంద్రప్రసాద్, పోలోజు గోవింద చారి, రమేష్, పోలోజు సిద్దయ్య చారి, పోలోజు బాలకృష్ణ మొదలగు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# న్యాయవాదుల భద్రతకు తక్షణ చర్యలు అవసరం

## సాయిరాం వడ్డే

చేవెళ్ల,ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): న్యాయం కోసం పనిచేసే న్యాయవాదులకే రక్షణ లేకపోవడం అత్యంత బాధాకరం అని న్యాయవాది సాయిరాం వడ్డే అన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న వరుస దాడులు ఆందోళనకు గురిచేస్తున్నాయని

శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ... చేవెళ్లకు చెందిన అడ్వకేట్ జి. స్వప్న హత్య ఘటనను న్యాయవాద వర్గం ఇంకా మరచిపోకముందే రాజేంద్రనగర్ ప్రాంతంలో మరో న్యాయవాది హత్య జరగడం తీవ్ర కలకలం రేపుతోందన్నారు. వరుసగా చోటుచేసుకుంటున్న ఇలాంటి ఘటనలు న్యాయ వ్యవస్థ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని వ్యాఖ్యానించారు. న్యాయం సాధనలో కీలక బాధ్యతలు నిర్వర్తించే వృత్తిలో ఉన్నవారికే సరైన రక్షణ లేకపోవడం దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేశారు. ప్రతి కోర్టు సముదాయానికి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా



న్యాయవాదులందరికీ రక్షణ హామీ అవసరమని స్పష్టం చేశారు. న్యాయవాదుల రక్షణ అంటే న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమేనని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇకపై ఆలస్యం చేయకుండా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ను వెంటనే అమలు చేయాలని, న్యాయవాదులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాలినడకన కొప్పోల్‌కు శివస్వాములు



మెదక్ పన్నపేట, ఫిబ్రవరి 14, విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని నార్సింగి గ్రామ శివారులోని దారిదేవుని శివాలయం వద్ద శివ మాలధారణ చేసిన శివస్వాములు మహాశివరాత్రి ని పురస్కరించుకొని శనివారం శివ స్వాములు కొప్పోల్ శ్రీ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయానికి కాలినడకన వెళ్లారు. 41 రోజుల పాటు శివదీక్ష చేపట్టిన దాదాపు 30 మంది శివ స్వాములు గురుస్వామి వేణుగోపాల ఆధ్వర్యంలో దీక్షను చేపట్టారు.

# ద్విచక్ర వాహనదారులకు కొంత ఊరట

మర్పల్లి ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ట్రాక్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో రైల్వే గేటును రెండు రోజుల పాటు పూర్తిగా మూసివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర పనులతో ప్రయాణించే వారు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రత్యామ్నాయ మార్గాల కోసం చుట్టుపక్కల గ్రామాల మీదుగా తిరగాల్సి రావడంతో సమయం, ఇంధనం వృథా అయింది.స్థానిక వ్యాపారులకూ రాకపోకలు తగ్గడంతో వ్యాపారం ప్రభావితమైంది.అయితే ద్విచక్ర వాహనదారులకు కొంత ఊరట లభించింది. రైల్వే ట్రాక్ కింద ఉన్న మార్గంలో ఉన్న అడ్డంకు లు తొలగడంతో బైక్‌లు, స్కూటర్లు పరిమితంగా వెళ్లేందుకు అవకాశం లభించింది. శనివారం సాయంత్రం రైల్వే ట్రాక్ కింది నుండి ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగాయి.దీంతో అత్యవసరంగా వెళ్లాల్సిన వారు ట్రాక్ కిందగా ప్రయాణిస్తూ గమ్యస్థానాలకు



చేరుకుంటున్నారు.సోమవారం వరకు కొనసాగనున్న ఈ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని అధికారులు సూచించారు.

# ఉద్యమ నాయకున్ని అందించిన రాజమ్మ మృతి బాధాకరం...

### కళ్ళను, పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు ఇచ్చిన గొప్ప వ్యక్తి రాజమ్మ..

బోధన్, ఫిబ్రవరి14 (విజన్ ఆంధ్ర) : సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి,నూతన సమాజ స్థాపనకై పోరాడే ఉద్యమ నాయకున్ని కని అందించింది రాజమ్మ అని సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ కొనియాడారు. శనివారం ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాతృమూర్తి బండారి రాజమ్మ సంతాప సభను పార్టీ బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంతాప సభలో సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ మాట్లాడుతూ మల్లేష్ పార్టీలో పనిచేస్తున్నప్పుడు రాజమ్మ ఎలాంటి అభ్యంతరము,అడ్డంకులు, అవరోధాలు కల్పించకపోవడంతోనే మల్లేష్ ఈరోజు ఆర్గనైజర్ పని చేయగలుగుతున్నాడని అలాంటి తల్లికి అభినందనీయమన్నారు. ఆమె మరణించి రెండు కనులను దానమిచ్చి ఇతరులకు చూపునిస్తుందని, తన పార్థీవదేహాన్ని మెడికల్ కళాశాలకు ఇచ్చి డాక్టర్ విద్యను అభ్యసించే వారికి కూడా ఉపయోగపడుతుందని ఆమె ఆదర్శనీయురాలని కొనియాడారు. ఈ సంతాప సభకు బోధన్ డివిజన్ నాయకులు గంగాధర్ అధ్యక్షత వహించారు. ఈ సభలో నిజామాబాద్ అర్బన్ జిల్లా డివిజన్ కమిటీ సెక్రటరీ ఎం.వెంకటి, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉ



పాధ్యక్షురాలు గోదావరి, బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ తిరుపతి, గైని సాయిలు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు బి.దేవరాం, సీనియర్ జర్నలిస్టు చిట్టి, పిడిఎస్యు నిజామాబాద్ అర్బన్ జిల్లా కార్యదర్శి గణేష్, జిల్లా నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



చిట్యాల ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమలనాద స్వామి వారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అవసరం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటశి వెంకటేశం,ఉప సర్పంచ్ ఒర్సు సైదులు,ఏర్పుల కుర్రు యాదయ్య,సాగర్ల నాగరాజు నవ్యశ్రీ,ఆనగంటి నరేష్ పూజ మఠ్రి హరీష్ రెడ్డి,దేవస్థాన డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ నరసింహ, జిల్లా నరసింహ,ఎద్దుల అజిత్ రెడ్డి ,దేవస్థాన మాజీ చైర్మన్ తెలుసూరి సైదులు,మాజీ ఉపసర్పంచ్ నూతి వెంకటేశం, సత్య శ్రీ గుజ్జర్ యాదగిరి రాస మల్ల జానయ్య భైరవని బిక్షం, బుంగపాట్ల తిమ్మయ్య,శిరస్సు ఇదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించాలి




మల్దకల్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి ఆరిఫ్ ఉద్దీన్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా బైక్ పై వెళ్తున్న యువకులు తాగి డ్రైవ్ చేయకూడదనీ అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలనీ, బాల కార్మిక నిర్మూలన, వేసవికాలం జాగ్రత్తలు తదితర అంశాలపై బిజ్వారం గ్రామంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతి సారధి ప్రభుత్వ కళాకారులు మహమ్మద్ రాహుల్,భూపతి ,హజరత్ కేశవులు తమ ఆట పాట మాటలతో ప్రజలకు రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక యువకులు సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ) : మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో నమ్మకంతో అధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, పట్టణ సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు తెలిపారు. గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మెట్ పల్లి పట్టణంలో తమ అంచనా ప్రకారం 26 వార్డులకు 14 వార్డులు గెలుస్తాం అనుకున్నామని, కానీ పది స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. బీజేపీ గతంలో మెట్ పల్లికి కంచుకోటగా ఉందని, ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ వర్గ ప్రజలు బీఆర్ఎస్ కు మొగ్గు చూపారని, ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందన్నారు. కాగా మెట్ పల్లిలో తమతో కలిసి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి సహకరించే మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఇతర ఏ పార్టీ కూడా మైనారిటీలకు వైస్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని తెలిపారు. ధర్మపురి అరవింద్ నేతృత్వంలో తమకు సహకరించే మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్మాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పీఠమే లక్ష్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 14: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు.

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు.

ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# జిల్లా స్థాయి సీఎం కప్ తైక్వాండో పోటీల్లో మొలంగూర్ విద్యార్థుల ప్రతిభ..

### 2 సిల్వర్ మెడల్స్ సాధించి రికార్డు..

### ప్రధానోపాధ్యాయులు నీరజ..

విజన్ ఆంధ్ర :శంకరపట్నం: జిల్లాస్థాయి సీఎం కప్ తైక్వాండో పోటీలు జిల్లా కేంద్రంలో శనివారం జరగగా సీఎం కప్ పోటీల్లో మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రెండు సిల్వర్ మెడల్స్ సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానో ఉపాధ్యాయురాలు నీరజ మాట్లాడారు. ముఖ్యమంత్రి కప్ తైక్వాండో పోటీల్లో మొలంగూర్ ఉన్నత పాఠశాల నుండి 9వ తరగతి కి చెందిన ఇద్దరు విద్యార్థులు కుమారి ముద్రకోల రిహార్షిణి,ముత్తునూరి చరితేష్ పాల్గొని పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి రెండు సిల్వర్ మెడల్స్ సాధించారని, పాఠశాల విద్యార్థులు విద్యా విషయాలలో , క్రీడాపోటీల యందే కాక శారీరక మానసిక అభివృద్ధి కోసం, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలల్లో కరాటే ట్రైనింగు ను ,ట్రైనర్ ప్రవల్లిక గా ను కేటాయించి విద్యార్థుల కోసం, విద్యార్థులందరికీ కరాటే ,ఆత్మ రక్షణ కోసం ,భౌతిక,మానసిక ,శారీరక అభివృద్ధికోసం కూడ ఎంతో



దోహదపడతాయని, విద్యార్థులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ పూదరి రాజు, ఎస్ఎంసి చైర్మన్ జరీనా, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

తెలియచేశారు..మెడల్స్ సాధించిన ఇద్దరు విద్యార్థులు, కుమారి ముద్రకోల రిహార్షిణి, కుమార్, ముత్తునూరి చరితేష్ లను ,ట్రైనర్ ప్రవల్లిక ను ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కంకణాల నీరజ గారు అభినందనలు తెలియచేశారు...ఇదే సందర్భంలో గ్రామ సర్పంచ్ శ్రీ పూదరి రాజు గారు విజేతలు ఇద్దరికి అభినందనలు తెలియచేశారు, పాఠశాల విద్యార్థుల విద్య ప్రగతి కి మాత్రమే కాకుండా వారి సర్వతో ముఖభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ తన స్వీయ పర్యవేక్షణలో మెడిటేషన్ లాంటి విషయం లో కూడా ప్రత్యేకంగా దృష్టి సారించి,ప్రోత్సహిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కంకణాల నీరజ గారిని అభినందించారు..విద్యార్థులను గ్రామ పంచాయతీ సభ్యులు,నావీజ కమిటీ చైర్మన్ జరీనా ,పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా అభినందనలు తెలియచేసింది...

# నేటి యువతకు ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

→మహా శివరాత్రి రోజు భజన క్లబ్బింగ్ ఆధ్యాత్మిక కార్యక్రమం
→బి ఆర్ ఎస్ నేత నాగరాజు,
→ఎస్ నాయకుడు నాగరాజు, పద్మశాలి సమాజం జిల్లా అధ్యక్షుడు కాముని రాజేశం



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14: మహాశివరాత్రిని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రం లోని మార్కెండెయ ఆలయంలో భజన క్లబ్బింగ్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు సిద్దిపేట పట్టణ 39 వ వార్డు బి ఆర్ ఎస్ నాయకుడు నాగరాజు, పద్మశాలి సమాజం జిల్లా అధ్యక్షుడు కాముని రాజేశం తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నేటి యువతకు ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం అన్నారు. చెడు దారిలో వెళ్లకుండా మంచి దారిలో వెళ్ళడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతయాని తెలిపారు. శివరాత్రి రోజున సిద్దిపేట మార్కండేయదేవాలయంలో నిర్వహిస్తున్న భజన క్లబ్ కార్యక్రమంలో సిద్దిపేట ప్రాంత భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం సభ్యులు పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సిరిగాది బాల్ రాజు, సహాయ కార్యదర్శి గుండు రవితేజ (లడ్డు), కోశాధికారి సూరం ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పెద్ది శ్రీనివాస్, దీకొండ మహేష్, కొండబత్తిని రాజు కోటి, యువజ సంఘం అధ్యక్షుడు బైరి మురళి, ఉ పాధ్యక్షుడు బింగి సాయికుమార్, ఇరుకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వర్షకొండ గ్రామంలో శివరాత్రి పండగ వేడుకలు



మెట్ పల్లి/ ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో శివరాత్రి పండగ పురస్కరించుకొని అతి పురాతనమైన జంగమయ్య ఆలయంలో ఉత్సవ మూర్తులకు ప్రాణప్రతిష్ఠ, అభిషేకం, ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అక్కడ ఉన్న పురాతనమైన ఆనవాల్లను తిలకించారు. అలాగే జంగమయ్యగా పేరుగాంచిన గుట్టను పరిశీలించి, ఆ దేవాలయ విశిష్టతను తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని జువ్వాడి కృష్ణారావు తెలిపారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.వెంకట్, ఉప సర్పంచ్ జయ, నర్సయ్య, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, వర్షకొండ వార్డు సభ్యులు రాకేష్, చంద్రయ్య, నవనీత, నాయకులు మహిపాల్, అశోక్, గణేష్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

# ఘనంగా నివాళులు

### కూకట్పల్లి ఏవీ రాజు కాలనీలో నిర్వహణ -- మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ రక్తదానం, దేశ సేవ కొరకు పిలుపు

కుత్బుల్లాపూర్ , ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): పుల్వామా అటాక్ లో అమరులైన జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కూకట్పల్లి ఏవీ రాజు



కాలనీలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ సంఘం కార్యదర్శి అభిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగద్గిరిగుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట అమరవీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం కొలుకుల జగన్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడి దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచిందని గుర్తు చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన సైనికుల త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు.
సైనికుల త్యాగస్ఫూర్తిని ప్రతి పౌరుడు ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తన వంతు కృషి చేయాలని, ముఖ్యంగా యువత సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, సునీల్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, యువత పాల్గొన్నారు. పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేసి అమరవీరులకు తమ విధంగా నివాళులు అర్పించారు.

# జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో జగిత్యాల శ్రీచైతన్య విద్యార్థులు



జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర ): శనివారం రోజున శ్రీచైతన్య జోనల్ స్థాయి క్రీడలలో జగిత్యాల శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటారు.. జోనల్ పరిధి లో 16 బ్రాంచుల విద్యార్థులు పాల్గొనగా జగిత్యాల విద్యార్థులు వాలీబాల్ కోకో, కబడ్డీ, చెస్ , క్యారమ్,100 మరియు 400 మీటర్ల పరుగు పందెం త్రో బాల్ ,తదితర పోటీల లో పాల్గొని ప్రతిభ చూపారు . విద్యార్థులను శ్రీ చైతన్య సంస్థల డైరెక్టర్ లు మలపాటి శ్రీధర్, శ్రీవిద్య, సెంట్రల్ అకాడమి క్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సదాశివరెడ్డి, ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ సచిన్, వైస్ ప్రిన్సిపాల్ సారిక, మరియు బ్రాంచ్ 1 &2 క్రీడ ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు

## మిస్సింగ్ అయిన వృద్ధురాలి శవం గుర్తింపు

చిట్యాల ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర); చౌటుప్పల్ మండలం రెడ్డిబావి నుండి గత డిసెంబర్ 19న చిట్యాల మండలం గుండ్రాంపల్లి వెళ్తూ అదృశ్యమైన నందగిరి రాములమ్మ (81) మృతదేహాన్ని ఇవాళ గుండ్రాంపల్లి చెరువులో గుర్తించారు. మతిస్థిమితం సరిగా లేక ప్రమాదవశాత్తు ఆమె నీటిలో మునిగి మరణించినట్లు పోలీసులు గుర్తించారు. గొర్ల కాపరి ఇచ్చిన సమాచారంతో చిట్యాల ఎస్ఐ రవికుమార్ అక్కడికి చేరుకొని, మృతదేహాన్ని పరిశీలించారు. ఐతే చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో గత డిసెంబర్ 22న కేసు నమోదయింది. ఆ కేసు ఆధారంగా కుటుంబ సభ్యులను పిలిపించి రాములమ్మ శవంగా గుర్తించారు. ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

# పంచాయతీ కార్యదర్శి మేకల వెంకటేశ్వరరావు గుండెపోటుతో మృతి

చిట్యాల ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం నేరడ పంచాయతీ కార్యదర్శి మేకల వెంకటేశ్వరరావు (61) ఇవాళ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. హైదరాబాద్ ఇమ్లిబన్ బస్టాండ్‌లో ఈ ఘటన జరగ్గా పోలీసులు అధికారులకు సమాచారం ఇచ్చారు. గతంలో ఇదే మండలంలోని ఏపూరులో విధులు నిర్వహించారు. ఈ సెప్టెంబర్‌లో రిటైర్డ్ కావలసి ఉంది. ఆయన మృతి పట్ల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, ఉప సర్పంచ్ మహేందర్,కారోబార్ ముషం శ్రీనివాస్ లు సంతాపం తెలిపారు.








ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

ఆదివారం, ఫిబ్రవరి 15 - 2025




# శైవ క్షేత్రాలకు శివరాత్రి శోభ..



2లో

విద్యుత్ దీప కాంతుల్లో దేవాలయాలు

ఉపవాసం, జాగరణ ఈ పండుగ ప్రత్యేకత

ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీలు

## పుర పోరులో ....

# పొంగులేటి మ్యాజిక్

పది రోజుల్లో 249 వార్డుల్లో ప్రచారం

70 శాతం సక్సెస్ రేటుతో

174 వార్డుల్లో గెలుపు

పొంగులేటి వ్యూహంతో

ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ పుర పాలికల్లో

హస్తం ప్రభంజనం



3లో

## 28న సైన్స్ డే ..

# కళోజీ కళాక్షేత్రంలో..

- అంతరిక్షంలోకి మోడల్ రాకెట్


- కుడా చైర్మన్ ఇనగాల వెల్లడి



3లో

# శైవ క్షేత్రాలకు శివరాత్రి శోభ

**నేడు శివరాత్రి**
**ముస్తాబవుతున్న ఆలయాలు**
**రుద్రుడికి అత్యంత ప్రీతకరమైన రోజు మహా శివరాత్రి**
**ఉపవాసం, జాగరణం ఈ పండుగ ప్రత్యేకత**
**నేడు అంగరంగ వైభవంగా శివ-పార్వతుల కళ్యాణం**
**రంగురంగుల విద్యుత్ దీప కాంతుల్లో ఆలయాలు**
**ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీలు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి14(విజన్ ఆంధ్ర) :** హిందూమతంలోని శైవ సంప్రదాయంలో మహా । శివరాత్రికి ప్రత్యేక ప్రాముఖ్యం ఉంది. పగటిపూట జరుపుకునే చాలా హిందూ పండుగల మాదిరిగా కాకుండా, మహా శివరాత్రి రాత్రిపూట జరుపుకుంటారు. ఇంకా, సాంస్కృతిక ఆనందాన్ని వ్యక్తపరిచే చాలా హిందూ పండుగల మాదిరిగా కాకుండా, । మహా శివరాత్రి అనేది ఆత్మపరిశీలన దృష్టి, ఉపవాసం, శివునిపై ధ్యానం, స్వీయ । అధ్యయనం, సామాజిక సామరస్యం, । శివాలయాలలో రాత్రంతా జాగరణ వంటి । వాటికి ప్రసిద్ధి చెందిన గంభీరమైన కార్యక్రమం. శివుడు మన వెలుపల మాత్రమే కాదు, మనలో కూడా ఉన్నాడు. ఒకే ఆత్మతో మనల్ని మనం ఏకం చేసుకోవడం అంటే మనలోని శివుడిని । గుర్తించడమే మహా శివరాత్రి ప్రత్యేకత.

## జాగరణతో పుణ్యఫలం..

శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహా శివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు.. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా । శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు । జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, । రాత్రి






జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ । తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేప్పుడు ఉపవాసం, జాగరణం, । బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. । ఇంట్లో గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే ఆహారంగా తీసుకోవాలి. అదీ సాయంత్రం పూటనే ఆరగించాల్సి ఉంటుంది. ఇతరులతో దైవ సంబంధమైన మాటలు మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి.

## ఉపవాస దీక్ష..

అనారోగ్యంతో ఉన్నప్న?ప్పుడు ఉపవాసం ఉండకండి. మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. చాలామంది కఠినంగా ఉండి.. కనీసం నీరు కూడా తాగరు. దీనిని నిర్జల ఉపవాసం అంటారు. కొంతమంది పాలు పండ్లు లాంటి సాత్విక ఆహారం తీసుకుంటారు. ప్రస్తుతం జీవన ప్రమాణాల దృష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు, డ్రై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహార పదార్థాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు, పప్పుధాన్యాలు వంటివి ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి, ఉడికిన పదార్థాలను తినకూడదు.వీటితో పాటు మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం చేస్తుంది.. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది. సినిమాలు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు. కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్ని సందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి. అందరూ గుర్తు పెట్టుకోవలసిన ముఖ్య విషయం, శివరాత్రి నాడు ఉపవాసం, జాగరణ చేసినవారు, తరువాత రోజు రాత్రి వరకు నిద్రించకూడదు. అప్పుడే సంపూర్ణఫలం దక్కుతుందని పండితులు వెల్లడించారు.



## పబ్లిక్ గార్డెన్ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో..

హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని శ్రీ దుర్గ సమేత రాజరాజేశ్వర స్వామి దేవలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం 3 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం 5 గంటల నుంచి భక్తులచే అభిషేకాలు నిర్వహించనున్నట్లు అర్చకులు అవధానుల సీతరామ శాస్త్రి, శ్రీ దుర్గ సమేత రాజరాజేశ్వర స్వామి ట్రస్ట్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు రాత్రి 8.05 నిముషాలకు శ్రీ శివ పార్వతుల కళ్యాణం తదుపరి రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో బిల్వార్చన పుష్పార్చన అలంకరణ పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# నిరుపేదలకు అండగా...

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క ...
## పార్టీకి కష్టపడ్డ కుటుంబానికి
## ఆత్మ చైర్మన్ పదవి...

**వరంగల్ /ములుగు. ఫిబ్రవరి14(విజన్ ఆంధ్ర) :** నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, పార్టీ కోసం కష్టపడ్డ కుటుంబాలను గుర్తించి ప్రోత్సహించే నాయకత్వం మరోసారి చాటుకున్నారు మంత్రి ధనసరి అనసూయ (డాక్టర్ సీతక్క) గారు.పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఒక నిరుపేద కుటుంబ సభ్యురాలు కర్ల అరుణ సేవలను గుర్తించి, వారికి గౌరవప్రదమైన ఆత్మ చైర్మన్ పదవి అందజేశారు.ఈ సందర్భంగా ఆ కుటుంబం మంత్రి సీతక్క గారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అక్కకు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పకుండా లభిస్తుంది. నిరుపేదల అభ్యున్నతే నా లక్ష్యం” అని తెలిపారు.స్థానిక ప్రజలు మంత్రి సీతక్క గారి నిర్ణయాన్ని అభినందిస్తూ, సామాన్యుల పట్ల ఆమె చూపుతున్న ప్రేమ, నిబద్ధతకు ప్రశంసలు కురిపించారు.పార్టీకి కష్టపడిన వారికి



గౌరవం నిరుపేదలకు ఆశ్రయం ఇదే సీతక్క నాయకత్వం అని కార్యకర్తలు పేర్కొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# పురపోరులో పొంగులేటి మ్యాజిక్

- 10 రోజుల్లో.. 249 వార్డుల్లో ప్రచారం
- 70 శాతం సక్సెస్ రేటుతో 174 వార్డుల్లో గెలుపు
- పొంగులేటి వ్యూహంతో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ పురపాలికల్లో హస్తం ప్రభంజనం!

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి14(విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) ఒక అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంతన్న అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకున్న ఆయన, తన వ్యూహ చతురతతో ఫలితాలను తలకిందులు చేశారు. కేవలం అంకెలే కాదు.. ఆ అంకెల వెనుక ఉన్న ఆయన కష్టం, ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 10 రోజుల్లోనే అసాధ్యమనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేసి చూపారు.

### ఉమ్మడి ఖమ్మం జిల్లా

### శీనన్న అడ్డాలో తిరుగులేని హవా!

తన సొంత గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలివాటం కాదు.. సునామీ సృష్టించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.

ఏదులాపురం : 32 వార్డుల్లో ఏకంగా 24 చోట్ల జయకేతనం ఎగురవేసి సత్తా చాటారు.

కొత్తగూడెం కార్పొరేషన్ : సింగరేణి హృదయంలో 22 స్థానాలను కైవసం చేసుకున్నారు.

కల్లూరు సత్తుపల్లి: కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేశారు.

ఇల్లందు అశ్వారావుపేట : ఇక్కడ కూడా ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు.

ఓరుగల్లు కోటపై హస్తం జైత్రయాత్ర!

రేవంతన్న ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను స్వీకరించిన శీనన్న, అక్కడ కూడా ప్రత్యర్థుల కోటలను బద్దలు కొట్టారు.

భూపాలపల్లి : అత్యంత కీలకమైన ఈ మున్సిపాలిటీలో 16 వార్డులను గెలుచుకుని పట్టు సాధించారు.

పరకాల, స్టేషన్ ఘన్‌పూర్ : పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలను గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటారు.

గణాంకాలే సాక్ష్యం

249 వార్డుల ప్రచారం.. 174 స్థానాల్లో విజయం!



మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 174 స్థానాలను గెలుచుకుంది. అంటే సుమారు 70 శాతం గెలుపు రేటుతో ఆయన 'మోస్ట్ సక్సెస్‌ఫుల్' లీడర్‌గా నిలిచారు. పగలు రేయి ఏకంచేసి ఆయన సాగించిన సుడిగాలి పర్యటనలు, రేవంతన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా ఓట్ల వర్షంగా కురిసింది. మాట ఇస్తే తప్పని నైజంతో, అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో శీనన్న ప్రజాప్రభుత్వంలో తన మార్క్ రాజకీయాలను మరోసారి చాటిచెప్పారు.

# 28న నేషనల్ సైన్స్ డే ..

## కాళోజీ కళాక్షేత్రంలో అంతరిక్షంలోకి మోడల్ రాకెట్

## ఇనగాల వెంకట్రామిరెడ్డి





**వరంగల్ జిల్లా ఫిబ్రవరి14(విజన్ ఆంధ్ర) :**ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఇస్రో స్పేస్ ట్యూట స్పేస్ రీసెర్చ్ ల్యాబ్ నేతృత్వంలో వరంగల్ చరిత్రలోనే తొలిసారిగా, కాకతీయ వీరనారి గౌరవార్థం "రుద్రమ =బసతీఖుఋ ఎ.01" గా నామకరణం చేసిన మోడల్ రాకెట్‌ను హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో ప్రయోగించటం మరియు అవగాహన సదస్సు సందర్భంగా విద్యార్థులలో సైన్స్ మరియు అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తిని పెంచడం, వరంగల్‌ను స్పేస్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడం కోసం వరంగల్ కుడా ఆధ్వర్యంలో ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈ 'ఎక్స్ ప్లోరా ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేయుటకు చొరవ తీసుకున్నారు. యువతను ఖగోళం అంతరిక్ష శాస్త్రాల వైపు ప్రోత్సహించడం, వారికి ఆస్ట్రానమీ గురించి నేర్పించడం మరియు నక్షత్రాలను వీక్షించేలా ఫిబ్రవరి 18వ తేదీ నుండి 27 వరకు భద్రకాళి ట్యాంక్ బండ్ లో ప్రతి రోజు సాయంత్రం 6 గం ల నుండి 11 గం ల వరకు టెలిస్కోపులతో నక్షత్ర మరియు విహంగ వీక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు బాలస ముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేస్తున్న సంద ర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరిశీ లించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరి క్షంపై ఆసక్తి గల అన్ని వర్గాల వారికి, స్కూల్ అన్ని కాలేజీల విద్యార్థులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, ఈ మొత్తం కార్య క్రమం వరంగల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

# దివంగత చీదుముల్ల స్పందన

# దశదిన కర్మలో పాల్గొన్న

# వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్

# చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ) :**వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన చిదుముళ్ళ ప్రశాంత్ సతీమణి కీ. శే. చిదుముల్ల స్పందన ఇటీవల మరణించగా శనివారం నిర్వహించిన క్రీ.శే.చీదుముల్ల స్పందన దశదిన(పదవ రోజు) కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మరుపట్ల సాయికుమార్ హాజరై క్రీ.శే.స్పందన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిధుముళ్ళ భాస్కర్ మరియు కాలని నాయకులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



## ఘనంగా కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు



**వర్ధన్నపేట. ఫిబ్రవరి14(విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట మండల కేంద్రం లో వర్ధన్నపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదినోత్సవ వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు ఈగ మల్లేశం గారి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి, కేక్ కటింగ్ చేసి అనంతరం పలువురు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని భగవంతుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దూరి సంజీవరావు, పెద్దూరి ప్రభాకర్, పెద్దూరి సత్యం, మార్త సారంగపాణి, చిప్ప వెంకటేశ్వర్లు, గడ్డం సదానందం, వన్నాల నాగరాజు, చిదురాల కేదారి, పాశికంటి రామచంద్రం, చెన్న చందర్రావు, చెన్న వెంకటేశ్వర్లు, చెన్న శ్రీధర్, పిట్ట సతీష్, పెద్దూరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా (లంబాడా)సమాజానికి ఆరాధ్య దైవం,సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభకాంక్షలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

**పర్వతగిరి, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలకేంద్రంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ శనివారం పత్రిక ప్రకటనలో బంజారా (లంబాడీ) సమాజానికి ఆరాధ్య దైవం, గొప్ప సామాజిక-మత సంస్కర్త. ఆంధ్రప్రదేశ్‌లోని



అనంతపురం జిల్లా గుత్తి సమీపంలో జన్మించిన ఆయన, పర్యావరణ రక్షణ, అహింస, మూఢనమ్మకాల నిర్మూలన, మరియు మహిళా గౌరవం కోసం బోధనలు చేశారు. ఆయన జయంతిని ప్రతి ఏటా ఫిబ్రవరి 15న ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరుపుకుంటం అని తెలిపారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని రాంజీ నాయక్ తండా (సేవాగడ్)లో భీమా నాయక్ మరియు ధర్మపురి దేవి దంపతులకు జన్మించారు.అహింసా పరమోధర్మం, పర్యావరణం (అడవుల) రక్షణ, నీటిని వృధా చేయకూడదని, మద్యాన్ని దూరం పెట్టాలని, మతమార్పిడులను నిరోధించాలని బోధించారు. బంజారాల అభ్యున్నతి కోసం పనిచేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

# నేడు స్వామి వివేకానంద జయంతి

## సేవా లాల్ మహారాజ్ జయంతిన కల్లెడ ఆర్డీఎఫ్ కళాశాల లో స్నేహపూర్వక పరుగు పందానికి సర్వం సిద్ధం

**పర్వతగిరి ఫిబ్రవరి 14( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలం కల్లెడ లో స్వామి వివేకానంద జయంతి సేవా లాల్ మహారాజ్ జయంతిన సందర్భంగా ఆర్డీఎఫ్ విద్యా సంస్థల నిర్వాహకులు ఎర్రబెల్లి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో నేడు (15-02-2026) మహా శివరాత్రి రోజున 5 కిలోమీటర్ల స్నేహ పూర్వక పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు ఆర్డీఎఫ్ కళాశాల, కల్లెడ నుండి ప్రారంభమై పర్వతగిరిలోని పర్వతాల శివాలయం వరకు కొనసాగుతుంది. ఈ నేడుకల్లెడ ఆర్డీఎఫ్ కళాశాల కు హాజరు అయి పోటీలకు నమోదు (రిజిస్ట్రేషన్) ఉదయం 6.00 గంటలకు ప్రారంభమై 7.00 గంటలకు చేసుకున్న వ్యక్తులు మాత్రమే పోటీలో పాల్గొనుటకు అనువతించ బడును.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిలు కటకం మురళీధర్,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ( రిటైర్డ్), ముఖ్య అతిథిగా ప్రొ. అజ్మీరా సీతారాం నాయక్ , తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు , మాజీ




ఎమ్మెల్యే,తక్కెళ్లపల్లి శ్రీనివాస్-సర్పంచ్, కల్లెడచీదురు శంకర్-సర్పంచ్, పర్వతగిరి హాజరవుతున్నారు. మీడియా మిత్రులు సకాలంలో విజయవంతం చేయాలని కల్లెడ ఆర్డీఎఫ్ కళాశాల కరస్పాండెంట్ ఆడెపు జనార్ధన్ తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి అర్థిక సాయం

## అండగ నిలిచి నమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్




**పర్వతగిరి, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ) :**పర్వతగిరి మండల కేంద్రంలో నిన్న ఉదయం 10 గంటలకు మట్ట చెన్నమ్మ (మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంగ సాయి కృష్ణ యాదవ్ గారి అమ్మమ్మ) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్,గోరుగుట్ట తండా సర్పంచ్ బానోత్ విజయ-భాస్కర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామచందర్, యువజన కాంగ్రెస్ నాయకులు నరెడ్ల సంతోష్, వార్డు సభ్యులు జనగాం వెంకటేశ్వర్లు,చిరుకొండ సులోచన వెంకన్న అందరు పార్థివ దేహానికి నివాళులు అర్పించి అంత్యక్రియల కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినారు. అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ముక్కెర సుధాకర్, మధుగాని శ్రీకాంత్, మధుగాని భాస్కర్, ఇధిగని సంతోష్, మట్ట భరత్, కొండ వెంకటేశ్వర్లు, జంగలింగమూర్తి, మట్ట కొమురయ్య, బోట్ల వెంకన్న ఇతర కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండ నిజాయితీగా ఓటేసిన ఓటర్లకు అభినందనలు

## బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**వరంగల్, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర )** ఇటీవల జరిగిన పురపాలక ,నగరపాలక సంస్థల ఎన్నికలలో డబ్బు మధ్యము అనేక ప్రలోభాలతో ఓట్లను కొనుగోలు చేశారని ఫలితంగా అత్యధిక స్థానాలలో ధన స్వామ్యమే విజయం సాధించిందని ఇది ప్రజాస్వామ్య మనగడకు తీరని ప్రమాదమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల లాగానే మున్సిపల్ ఎన్నికలలో కూడా మద్యం ఏరులైపారిందని, కోట్లాది రూపాయలు చేతులు మారాయని, చీరలు సారెలు అనేక కానుకలు విచ్చలవిడిగా పంపిణీ చేయబడ్డాయని అధికార పార్టీల అభ్యర్థులు ధన బలంతో, కండబలంతో,అధికార దుర్వినియోగంతో, ధనాఢ్య వర్గాలకు చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా విచ్చలవిడిగా అంతులేకుండా ఖర్చు చేసి ఓట్లను అక్రమ పద్ధతుల్లో కొనుగోలు చేశారన్నారు. ఈ అక్రమాలను అరికట్టడంలో ఎన్నికల సంఘం, సంబంధిత అధికారులు విఫలమైనారన్నారు. ఈ పరిస్థితుల్లో కూడా పరిమితంగానైనా చైతన్యవంతులైన ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండ, భయ భ్రాంతులకు భయపడకుండ నిజాయితీతో తమ ఓటు హక్కును వినియోగించుకున్న వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అధికార పార్టీ ఎన్ని ఆటంకాలు ఇబ్బందులు కలుగజేసిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో 22 మంది సిపిఐ కార్పొరేటర్లను అదే విధంగా వివిధ జిల్లాలలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో



కమ్యూనిస్టులకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల అభ్యర్థులకు ఓట్లేసిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విజయం సాధించినవారు పట్టణాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిస్వార్థంగా నిజాయితీగా కృషి చేయాలన్నారు. ఓడినవారు ఈనాటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించి ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ వారి మన్ననలను పొందేందుకు కృషి చేయాలన్నారు.డబ్బున్నోడిదే రాజ్యం-దుడ్డున్నోడిదే బర్రె అని పద్ధతి కాకుండా నిజమైన ప్రజాస్వామ్యం ఫరిఢ విల్లాలంటే అందుకు ప్రజల చైతన్యాన్ని పెంపొందింపజేసి వారి ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేసేందుకు ప్రజాస్వామ్య శక్తులు ,స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు తీవ్రంగా కృషి చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

# వేయి స్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలు షురూ..





**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి14(విజన్ ఆంధ్ర) :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆగమానుసారంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ మంగళవాయిద్య సేవ ఉత్తిష్ఠగణపతికి హరిద్ర కుంకుమ విలేపణ అభిషేకం, రుద్రేశ్వరస్వామికి ఏకాదశి రుద్రాభిషేకం నిర్వర్తించి రుద్రేశ్వరీ-రుద్రేశ్వరస్వామివార్లను నంది వాహనంపై మంగళ వాయిద్యాల మధ్య వేదమంత్రాలతో ఎదురుకోలు నిర్వర్తించి రుద్రేశ్వరునికి ఎదురుగా సూర్యాలయంలో ఆది దంపతులను ప్రతిష్టించి గణపతి నవగ్రహ అష్టదిత్పాలక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి-నీలిమ, గోదా-విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజు వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరి, రాంరెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి 5 రోజులపాటు జరిగే పంచాన్హిక దీక్ష ఉత్సవాలను బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.

అనంతరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో అగ్ని ప్రతిష్టాపన గణపతి నవగ్రహ పంచసూక్తములతో జయాధి హోమాలతో 18 అధ్యాయాలతో లోక కళ్యాణార్థం తెల్ల ఆవాలు, తోక మిరియాలు, ఇప్పపువ్వు, రక్తచందనం, సుగంధ ద్రవ్యపరిమళాలతో మహాచండీయాగం నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు.

ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.అనిల్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వేద పండితులు భరత్‌శర్మ, శ్రీమన్నారాయణ, ప్రధ్యుమ్నశర్మ, గంగు మణికంఠశర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేందర్‌శర్మ పర్యవేక్షణలో వైదిక కార్యక్రమాలను నిర్వహించారు.

## మహాశివరాత్రి.. రాత్రి కళ్యాణోత్సవం..

మహాశివరాత్రి మహాపర్వదినం ఉదయం తెల్లవారుజామున 3.30 గంటలకు మంగళ వాయిద్యసేవ ఉత్తిష్ఠ గణపతికి అభిషేకం, రుద్రేశ్వరునికి ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించి ఉదయం 5 గంటల నుంచి సామూహిక రుద్రాభిషేకాలు రాత్రి 10 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. సాయంత్రం 5.45 నిమిషాలకు ఉత్తరాషాఢ నక్షత్రయుక్త సింహ లగ్న సుముహూర్తమున రుద్రేశ్వరీ-రుద్రేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు.రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో 12 మంది వేదపండితుల ఆధ్వర్యంలో పాశుపత పూర్వకమహా రుద్రాభిషేకం, నమకచమకాలతో రుద్ర ఆధ్యాయంతో 111 రుద్రములతో 101 లీటర్ల ఆవుపాలతో 51 కిలోల ఆవు పెరుగుతో 21 కిలోల పుట్టతేనెతో 11 కిలోల ఆవునెయ్యితో పండ్ల రసములతో మహారుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు, శివ ప్రీతికరమైన సోమవారం కూడా లింగోద్భవ కాల పూజ కలిసి వస్తుందని, జాగరణ ఉండే భక్తులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# నేటి శివరాత్రి ఉత్సవాలకు విద్యుత్తు కాంతులతో ముస్తాబైన ఆలయాలు

**సంగెం ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో శివాలయాలు ముస్తాబయ్యాయి. నేటి మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ఆలయాల్లో శివరాత్రి వేడుకలకు ఆలయాలన్ని పలు గ్రామాల సర్పంచులు, అధికారులు సర్వంగా సుందరంగా విద్యుత్తు కాంతులతో ముస్తాబయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తే అవకాశం ఉండడంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రి రోజున ఉపవాస దీక్షలతో వచ్చే భక్తుల కోసం ఆలయాల వద్ద త్రాగునీరు, చలవ పందిళ్లు, లైటింగ్ క్యూలు ఏర్పాటు చేస్తున్నారు. కార్పొరేట్ల తో పాటు ఆలయాల చుట్టూ విద్యుత్తు దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భారీగా భక్తులు తరలివస్తారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపిస్తారు. వేల సంఖ్యలో శివ పార్వతుల కళ్యాణాన్ని తిలకిస్తారు. పలు ఆలయాల ఆవరణలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న కాఫీ, టీ, చిన్న పిల్లల బొమ్మలు, చిత్రపటాలు, మిఠాయిలు, తదితరాలు విక్రయించే స్టాళ్ల ఏర్పాటు, భక్తుల వాహనాల పార్కింగ్ కు పంచాయితీ సిబ్బందితో ఆలయం వెలుపల ఉన్న స్థలాలను యంత్రాలతో చదును చేస్తున్నారు.

శివరాత్రికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనాతో ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రత్యేక పార్కింగ్, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.



విద్యుత్తు కాంతులతో కళకళలాడుతున్న కుంటపల్లి శివాలయం

# పర్వతగిరి గ్రామంలో ఎక్కడపడితే అక్కడ వ్యర్థ ( ప్లాస్టిక్ ) పదార్థాలు పడేస్తే కఠిన చర్యలు తప్పవు

## పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్

## వ్యర్థ పదార్థాలు పడేసిన వారికి రు. 10,000/-జరిమాన విధించబడును, వారిని పట్టించిన వారికి 1000/- రూపాయల నగదు బహుమతి



**పర్వతగిరి, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి గ్రామంలో ఎక్కడపడితే అక్కడ వ్యర్థ పదార్థాలు పడేస్తే కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ చీదురు శంకర్ హెచ్చరించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ,పాలుకమ్మ చెరువు పరిసర ప్రాంతాల్లో వ్యర్థ పదార్థాలు పడేసిన వారికి పదివేల రూపాయల జరిమానా విధించబడును, వారిని పట్టించిన వారికి 1000/- రూపాయల నగదు బహుమతి అందించడం జరుగుతుందని సర్పంచ్ చీదురు శంకర్ తెలిపారు. రోడ్లపై, కాల్వల్లో, ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. ఇకపై ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడేస్తే వారికి జరిమానా విధించడమే కాకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను నిర్ణీత స్థలాల్లో మాత్రమే వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు.

# ధర్మారంలో షార్ట్ సర్క్యూట్ తో బార్బర్ బ్యూటిషన్ షాప్ దగ్ధం..

## సుమారు రెండు లక్షల నష్టం..

**పరకాల ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ):** నడికుడ మండలం ధర్మారం గ్రామంలో మధ్యాహ్నం సమయంలో షార్ట్ సర్క్యూట్ బార్ బార్ బ్యూటిషన్ షాప్ పూర్తిగా దగ్ధమైంది సుమారు రెండు లక్షల నష్టం వాటిల్లిందని గ్రామస్తులు వాపోతున్నారు షాప్ యజమాని నరేష్ వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయం దాకా షాపు నిర్వహించి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లడం జరిగిందని ఇంతలోనే రహదారిపై వెళ్లేవారు షాప్ లో మంటలు వస్తున్నాయని సమాచారం తెలపడం తో షాపు వద్దకు వచ్చేసరికి షాప్ లో ఉన్న బ్యూటిషన్ సంబంధించిన సామాగ్రి మరియు బార్ బార్ కు సంబంధించిన సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది అని తెలిపారు. రెక్క ఆడితే గాని డొక్కాడని నరేష్ ఈ షాపు నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగించే వాడని అలాంటి షాపు పూర్తిగా దగ్ధం కావడంతో దిక్కు తోచని స్థితిలో నరేష్ ఉన్నాడని నరేష్ కు ప్రభుత్వం తగు అధిక సహాయం అందజేసి ఆదుకోవాలని వారి జీవనో పాధికి దారి చూపించాలని గ్రామస్తులు వాపోతున్నారు.